https://www.sreechakranews.com

# శ్రీచక్ర


SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 286 | కర్నూలు | గురువారం, 29 ఫిబ్రవరి 2024 | పేజీలు 9 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది




- వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం
- వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం జమ
- బటన్ నొక్కి విడుదల చేసిన సిఎం జగన్

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం అని సిఎం జగన్ అన్నారు. వరుసగా ఐదో ఏడాది.. వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం సొమ్మును రైతుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేశారు. రబీ 2021-22, ఖరీఫ్-2022 సీజన్లకు గాను అర్హులైన రైతు కుటుంబాలకు సున్నా వడ్డీ రాయితీ సొమ్మును కూడా చెల్లించారు. ఈ రెండు పథకాలకు అర్హత పొందిన రైతు కుటుంబాల ఖాతాలకు సాయాన్ని సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమ చేశారు.

- అమరావతి, శ్రీచక్ర

2

## ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు మోడీ శంకుస్థాపన

- శాస్త్రవేత్తలను డీఎంకె గౌరవించడం లేదని ఆగ్రహం



చెన్నై,ఫిబ్రవరి28(శ్రీచక్ర):

తమిళనాడులోని తూత్కుకుడి జిల్లా కులశేఖర పట్టణంలో ఇస్రో లాంచ్ ప్యాడ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారంనాడు శంకు స్థాపన చేశారు. అయితే, అనూహ్యంగా ఈ శంకుస్థాపన కార్యక్రమం కోసం డీఎంకే ప్రభుత్వం ఇచ్చిన 'ఇస్రో' యాడ్ తీవ్ర దుమారం రేపింది. ప్రధాని మోదీ సహా, బీజేపీ నేతలు డీఎంకేను తప్పుపట్టగా, తూత్తుకుడి ఎంపీ కనిమొళి సొంత పార్టీని సమర్ధించారు. ఇస్రో సెకెండ్ ల్యాంచ్ ప్యాడ్ శంకుస్థాపన సందర్భంగా తమిళనాడు పశు సంవర్ధక శాఖ మంత్రి అనితా రాధాకృష్ణన్ స్థానిక పత్రికలకు ప్రకటన ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి మోదీ, తమిళనాడు సీఎం స్టాలిన్, ఇతర డీఎంకే నేతలతో పాటు చైనా జాతీయ జెండాతో ఉన్న రాకెట్ కనిపించడంతో దుమారం రేగింది. దీనిపై బీజేపీ చీఫ్ అన్నామలై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే నిబద్ధత, దేశ సౌరభౌమత్యం విస్మరణను ఇది తలపిస్తోందని, గత తప్పిదాలను కప్పిపుచ్చు కునేందుకు డీఎంకే ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం అధికార డీఎంకేపై నిప్పులు చెరిగారు. డీఎంకే పనిచేయకపోవడమే కాకుండా తప్పుడు క్రెడిట్ ఆపాదించుకుం టోందని, కేంద్రం పథకాలపై వాళ్ల స్టిక్కర్లు అంటించుకున్నారని, ఇస్రో లాంచ్‌ప్యాడ్‌పై చైనా స్టిక్కర్ అంటించి క్రెడిట్ వారికి ఆపాదిస్తున్నారని విమర్శించారు. అంతరిక్ష రంగంలో భారతదేశ ప్రగతిని అంగీకరించేందుకు వాళ్లు (డీఎంకే) సిద్ధంగా లేదన్నారు. అంతరిక్ష రంగంలో భారత విజయాలను ప్రపంచానికి చాటేందుకు ఇష్టపడటం లేదని, మన శాస్త్రవేత్తలను, మన అంతరిక్ష కేంద్రాన్ని కూడా విమర్శిస్తున్నారని తప్పుపట్టారు. వాళ్లు చేసిన తప్పుదాలకు శిక్ష విధించే సరైన సమయం ఇదేనని అన్నారు. చైనా రాకెట్ యాడ్‌పై మోదీ వ్యాఖ్యలను డీఎంకే ఎంపీ కె.కనిమొళి తిప్పికొట్టారు. యాడ్ ఫోటోలో ఆర్ట్ వర్క్ చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలిదని అన్నారు. చైనాను శత్రుదేశంగా భారత్ ప్రకటించినట్టు తాను అనుకోవడం లేదని చెప్పారు. 'మన ప్రధాని చైనా ప్రధానిని ఆహ్వానించాను. కలిసి మహాబలిపురం వెళ్లారు. నిజాన్ని ఒప్పుకోవడానికి మీరు (ప్రధాని) సిద్ధంగా లేనందునే సమస్యను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మీరు చేస్తున్నారు' అని కనిమొళి వ్యాఖ్యానించారు.

## హెచ్‌ఎండీఏలో విజిలెన్స్ సోదాలు

- హైరైజ్ అనుమతులపై కీలక ఫైళ్లు స్వాధీనం
- ఫైళ్లను సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :

హెచ్‌ఎండీఏలో విజిలెన్స్ సోదాలు కలకలం రేపుతున్నాయి. హెచ్‌ఎండీఏ కార్యాలయంలో బుధవారం ఉదయం నుంచి విజిలెన్స్ సోదాలు కొనసాగాయి. 50 మంది స్పెషల్ టీమ్‌తో సోదాలు చేపట్టారు. గత ప్రభుత్వంలో అనుమతి ఇచ్చిన ఫైల్స్‌ను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మైత్రీవనం నాలుగో అంతస్తులో ఉన్న అన్ని ఫైల్స్‌ను విజిలెన్స్ సీజ్ చేసింది. అంతేకాకుండా.. స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లోని ఏడో అంతస్తులో కూడా తనిఖీలు చేస్తున్నారు. అరెస్ట్ వారెంట్‌తో వెళ్లిన విజిలెన్స్ నిఘా టీం.. హెచ్‌ఎండీఏ ఇద్దరు డైరెక్టర్లు గతంలో అనుమతించిన ఫైల్స్‌పై ఆరా తీశారు. ఆన్‌లైన్ డేటా నుంచి చెరువులు మాయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నాలుగు రోజుల క్రితమే దాడులు జరుగుతాయని జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అధికారులను ముందే హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 3,500 చెరువుల డాటా ఆన్‌లైన్‌లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే చెరువుల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలకు రంగం సిద్ధమైంది. అక్రమ లే-అవుట్, బిల్డింగ్ అనుమతులపై దర్యాప్తు చేస్తున్నారు. హెచ్‌ఎండీఏలో కొన్ని రోజుల క్రితం ఏసీబీ కూడా దాడులు నిర్వహించింది.

## ప్రత్యేకహోదాతోనే ఎపికి మనుగడ

**తిరుపతిలో మార్చి1 కాంగ్రెస్ డిక్లరేషన్ సభ**
**మీడియా సమావేశంలో వెల్లడించిన షర్మిల**

విజయవాడ, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :

అనంతపురం సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఒక అద్భుత పథకం ప్రకటించారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అది రూ.5 వేల రూపాయలు అర్హులైన మహిళలకు అందే పథకమని చెప్పారు. ఆ ఇంటి మహిళ అకౌంట్ లోనే డబ్బు క్రెడిట్ అవుతుందని అన్నారు. ఇందిరమ్మ అభయం అనే ఈ పథకం ద్వారా డబ్బు ఇంటిని బాగా చూసుకునే మహిళలకే దక్కుతాయని చెప్పారు. అందుకే ఆ సొమ్మును వారి చేతుల్లోనే పెడుతున్నాం. రాజశేఖరరెడ్డి ఒక చేత్తో సంక్షేమం, ఒక చేత్తో అభివృద్ధి అందించారు కనుకనే అందరి గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. ఏపీ కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్ షర్మిల విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక హోదా డిక్లరేషన్ 1న జరిగే తిరుపతి సభలో ప్రకటించనున్నాం. ప్రత్యేక హోదా అంశాన్ని అందరూ అధికారం కోసమే వాడుకున్నారు. మోదీ పదేళ్ళు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన అదే తిరుపతి లోని అదే మైదానంలో మేం డిక్లరేషన్ ఇస్తున్నాం. ప్రత్యేక హోదా తెచ్చుకోవడంలో విఫలం అయ్యారు కాబట్టి రాష్ట్రానికి ఏమీ రాలేదు. ఆంధ్ర ప్రజల హక్కు ప్రత్యేక హోదా.. గత ఎన్నికల్లో 1.18 శాతం ఓటు షేరు ఉన్నా.. ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది కనుకనే నేను చేరాను. ఆ మూడు పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ప్రత్యేక హోదా రాదు. ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీలు, విశాఖ ఉక్కు, రాజధాని కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి. ఏపీకి బీజేపీ ఒక్క మేలు కూడా చేయలేదు. రాష్ట్రంలో పాలకపక్షం, ప్రతిపక్షం మోదీకి ఊడిగం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలను మోదీకి బానిసలను చేస్తున్నారు. ఉత్తరాఖండ్ లో ప్రత్యేక హోదా కారణంగా 2000 పరిశ్రమలు వచ్చాయి. 972 కిలోమీటర్ల సముద్ర తీరం ఉన్న మన రాష్ట్రంలో పది పరిశ్రమలు కూడా రాలేదు. ఇలాగే కొనసాగితే యువతే లేని రాష్ట్రంగా మన రాష్ట్రం తయారవుతుంది. ఏపీపీఎస్సీ ద్వారా మూడు వేలు కూడా లేవు. ఏపీలో ప్రత్యేక హోదా ఊసే లేకుండా పోయింది. ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడి రాజీనామాలు చేద్దాం అన్నారు.. ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.



## తెలుగు జన విజయకేతనం జెండా సభ విజయవంతం

- రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలు కుదిర్చిన పొత్తు మాది, చంద్రబాబు, పవన్‌లు



తాడేపల్లిగూడెం సమీపంలో గల పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలో బుధవారం తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో తెలుగు జన విజయకేతనం జెండా ఉమ్మడి భారీ బహిరంగ సభ నిర్వహించారు.ఈ సభకు జనసేన రాష్ట్ర నాయకులు, నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో జనసేన నేత కందుల దుర్గేష్ అధ్యక్షత వహించారు.ఈ సభకు రాష్ట్రం లోని 175 నియోజకవర్గాల నుండి తెదేపా,జనసేన పార్టీల నాయకులు విచ్చేశారు.వేదిక పై ఇరుపార్టీలకు చెందిన 500 మంది నాయకులు ఆశీనులయ్యారు.చంద్రబాబుని ముఖ్యమంత్రి ని చెయ్యాలనే ఆకాంక్షతో రాష్ట్రం నలదిక్కుల నుండి తెదేపా,జనసేన కార్యకర్తలు 6 లక్షల మంది పాల్గొన్నారు. - శ్రీచక్ర, తాడేపల్లిగూడెం

9

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

- వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం
- వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం జమ
- బటన్ నొక్కి విడుదల చేసిన సిఎం జగన్

**అమరావతి,ఫిబ్రవరి28(శ్రీచక్ర):**

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం అని సిఎం జగన్ అన్నారు. వరుసగా ఐదో ఏడాది.. వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం సొమ్మును రైతుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేశారు. రబీ 2021-22, ఖరీఫ్-2022 సీజన్లకు గాను అర్హులైన రైతు కుటుంబాలకు సున్నా వడ్డీ రాయితీ సొమ్మును కూడా చెల్లించారు. ఈ రెండు పథకాలకు అర్హత పొందిన రైతు కుటుంబాల ఖాతాలకు సాయాన్ని సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మొత్తం 53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078.36 కోట్లు జమ చేస్తున్నామని అన్నారు. కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూముల సాగు రైతులకు సాయం. 57 నెల్లలో రైతు భరోసా కింద అందించిన మొత్తం రూ.34,288 కోట్లు. మేనిఫెస్టోలో చెప్పిన దానికన్నా ఒక్కో రైతన్నకు అదనంగా రూ.17,500 ఇస్తున్నామని అన్నారు. మన ప్రభుత్వం వేసిన ప్రతీ అడుగూ కూడా రైతులు, రైతు కూలీలు బాగుండాలని వేశాం. క్రమం తప్పకుండా వైయస్సార్ రైతు భరోసా కింద సహాయాన్ని అందించాం. పెట్టుబడి సహాయంగా, రైతన్నకు దన్నుగా ఇది అందించాం. రాష్ట్రంలో దాదాపు 50శాతం లోపు రైతులన్నకున్న భూమి అర హెక్టారు లోపలే. హెక్టారు లోపల ఉన్న రైతులు 70 శాతం ఉన్నారు. ఈ పెట్టుబడి సహాయం వారికి ఎంతో మేలు చేసింది. వంద శాతం రైతులకు 80శాతం ఖర్చు రైతు భరోసా కింద కవర్ అయ్యింది. పేద రైతుల పక్షపాత ప్రభుత్వం మనది, దీనికి నేను గర్వపడుతున్నాను. సున్నా వడ్డీ కింద కూడా రూ.215.98 కోట్లు విడుదల చేస్తున్నాం. రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా కట్టే రైతులకు మేలు చేస్తున్నాం.ఇప్పటివరకూ 84.66 లక్షల మంది రైతన్నలకు ఇప్పటి వరకూ అందించిన వడ్డీ రాయితీ 2,050 కోట్లు. మొత్తంగా రైతు భరోసా, సున్నా వడ్డీ కింద రైతులకు ఇవాళ విడుదలచేస్తున్న మొత్తం రూ.1,294.38 కోట్లు అందించాం. ప్రతీ అడుగులోనూ రైతన్నలకు తోడుగా నిలుస్తున్నాం. ప్రతీ పథకం దాదాపుగా పేద రైతు కుటుంబానికి అందుబాటులో ఉంచడం జరిగింది.




ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన దానికంటే ఏడాదికి రూ.12500 బదులు వేయి పెంచి రూ.13500 ఇచ్చాం. 50వేల స్థానంలో ఐదేళ్లలో రూ.67,500 ఇచ్చాం. చెప్పినదానికంటే ఎక్కువగా ఇచ్చిన ప్రభుత్వం మనది. రైతు కష్టం తెలిసిన ప్రభుత్వంగా ఈ ఐదేళ్లలో ముందుకు సాగాము. ప్రతీ సందర్భంలోనూ వారికి తోడుగా నిలిచామని అన్నారు. 9 లక్షల మంది రైతులకు 9 గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇస్తున్నాం. ఉచిత విద్యుత్ కింద ప్రతి రైతుకు రూ.45వేల మేర మేలు జరుగుతుంది. ఏడాదికి దాదాపుగా రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రైతుల తరఫున ఉచిత పంటల బీమాకు ప్రీమియం కడుతున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రం మనది. గతంలో ఎప్పుడూ కూడా రైతుల తరఫున ఎప్పుడూ బీమా ప్రీమియం చెల్లించలేదు. దేశంలో కూడా ఎక్కడా లేదు. రైతులకు ఎక్కడ కష్టం వచ్చినా ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. కేవలం ఈ ఐదేళ్లలో మాత్రమే ఇలా జరిగింది. ఇదొక విప్లవాత్మక మార్పు. నష్టం నుంచి రైతు తట్టుకుని నిలబడి తిరిగి పంటలు వేసుకునే పరిస్థితి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం విప్లవాత్మక చర్యగా దీన్ని అమలు చేసింది. గ్రామస్థాయి లో రైతు భరోసా కేంద్రాలను పెట్టాం. అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను రైతుకోసం పెట్టాం. రైతులకు ఇ-క్రాప్ చేస్తూ అన్నిరకాలుగా ఆదుకుంటున్నాం. విత్తనం నుంచి పంట అమ్మకం వరకూ కూడా రైతులను చేయిపట్టుకుని నడిపించాం. ఈ ఐదేళ్లకాలంలో మాత్రమే ఇలా జరిగింది. ఆక్వా రైతులకు రూ.1.5కే కరెంటు ఇస్తూ ఆదుకున్నాం. ఆక్వాజోన్లలో ఉన్న ఆక్వారైతులకు తోడుగా నిలిచాం. పాల సేకరణలో కూడా రైతులకు తోడుగా నిలిచాం. రూ.10-20ల వరకూ రైతులకు అధిక ధరలు వచ్చాయి. పాలసేకరణలో ఈ ఐదేళ్ల కాలంలోనే రైతులకు రేట్లు పెరిగాయి. సహకార రంగంలోనే దేశంలోనే అతిపెద్ద సంస్థ అయిన అమూల్‌ను తీసుకు వచ్చి ఈ రంగంలో పోటీని పెంచాం. తద్వారా రైతులకు మేలు జరిగింది. 100 సంవత్సరాల క్రితం భూ సర్వే జరిగింది. అప్పటినుంచి రికార్డులు అప్‌డేట్ కాకపోవడం, సబ్ డివిజన్లు జరక్కపోవడం జరిగింది. వివాదాలకు చెక్‌పడుతూ సమగ్ర సర్వే చేపట్టాం. రికార్డులను అప్‌డేట్ చేస్తూ రిజిస్ట్రేషన్ సేవలను గ్రామస్థాయిలో తీసుకు వచ్చాం. 34.77 లక్షల ఎకరాల మీద పూర్తి హక్కులను రైతులకు, పేదలకు కల్పించాం. గతానికి, ఈ ఐదేళ్ల కాలానికి తేడా గమనించాలని కోరుతున్నాను. 87,612 కోట్ల రూపాయలు రైతుల రుణాలు మాఫీచేస్తామని చంద్రబాబు చెప్పారు. బ్యాంకుల్లో బంగారం రావాలంటే బాబే ముఖ్యమంత్రి కావాలన్నారు. దీంతో రైతులు నమ్మి అధికారం ఇస్తే.. దారుణంగా మోసం చేశారు. బేషరుతుగా రుణాలు మాఫీచేస్తానని చెప్పి చివరకు రుణమాఫీ పత్రాలు ఇచ్చి మోసం చేశారు. చివరకు సున్నా వడ్డీ పథకాన్ని కూడా ఎగొట్టారు. చివరకు మన ప్రభుత్వమే చెల్లించింది. బాబు హయాంలో రైతన్నలు కట్టిన వడ్డీలు, చక్రవడ్డీలే ఏడాదికి దాదాపు రూ.5-6 వేల కోట్లు. అంత దారుణంగా చంద్రబాబు గతంలో మోసం చేశారు. మనం ఈ ఐదేళ్లలో వైయస్సార్ రైతు భరోసా కింద రూ.34వేల కోట్లు ఇచ్చాం. ధాన్యం కొనుగోలుకోసం రూ.65 కోట్లు ఖర్చు చేశాం. ఇదికాక రూ.1.2 లక్షల కోట్లు రైతున్నలకు వివిధ పథకాలు ద్వారా అందించాం అని సిఎం అన్నారు.

# వీరంకినాయుడుపాలెంలో అక్రమ మైనింగ్

- విచారణలో ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు
- రెండు వారాల్లో నివేదిక అందించాలని ఆదేశం

**అమరావతి,ఫిబ్రవరి28(శ్రీచక్ర):**

గుంటూరు జిల్లాలోని వీరంకినాయుడుపాలెంలో అక్రమ మైనింగ్ వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎం.ప్రభుదాస్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. రెండెకరాల వరకే అనుమతి తీసుకున్నారని.. కానీ, 60 ఎకరాలకు ఫెన్సింగ్ వేసి అక్రమ మైనింగ్ చేస్తున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. డీకే పట్టా భూముల్లో మైనింగ్ ఎలా చేస్తారని.. ఫిర్యాదులు వస్తున్నా ఎందుకు పట్టించు కోవట్లేదని ధర్మాసనం ప్రశ్నించింది. రెండు వారాల్లో స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని గనుల శాఖను ఆదేశించింది. అయితే, 2 వారాల సమయం సరిపోదని న్యాయవాది తెలపగా.. ఏదైనా గ్రహానికి వెళ్లి రిపోర్ట్ తీసుకుని రావాలా.? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. మైనింగ్ శాఖ ఇచ్చే నివేదకలో తేడాలు ఉండొద్దని స్పష్టం చేసింది. ఒకవేళ, అదే జరిగితే న్యాయాధికారితో విచారణ జరిపిస్తామని హెచ్చరించింది. అవసరమైతే గనుల శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా అధికారిని కోర్టుకు పిలుస్తామని తెలిపింది. తప్పని తేలితే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అటు, విశాఖ జిల్లా భీమిలి సాగర తీరంలోని సీఆర్ జడ్ నిర్మాణాలపైనా హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సీఆర్ జడ్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టారంటూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ పిటిషన్ దాఖలు చేశారు. బీచ్ వద్ద శాశ్వత నిర్మాణాలు చేస్తున్నారని ఆయన పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ పిల్ పై విచారించిన ఉన్నత న్యాయస్థానం ఆ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నిర్మాణ స్థలంలో ఉన్న యంత్రాలను సీజ్ చేయాలని సూచించింది. తమ ఆదేశానుసారం తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేసింది. కాగా, భీమిలి పరిధిలో సాగర తీరానికి సమీపంలో జరుగుతున్న నిర్మాణాల అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నిబంధనలేవీ పాటించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. అయితే, గత కొద్ది రోజుల క్రితం ఈ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. అయినా, పనులు మాత్రం ఆగకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పిటిషన్ వేయగా.. విచారించిన న్యాయస్థానం చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చింది. మరోవైపు, రుషికొండపై తవ్వకాలు, భవన నిర్మాణాలు, గ్రావెల్ తరలింపుపై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ పిటిషన్ ను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ దాఖలు చేశారు. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికపై తీసుకునే నిర్ణయాన్ని కోర్టుకు సమర్పించేందుకు కేంద్ర ప్రభుత్వ తరపు న్యాయవాది 2 వారాల గడువు కోరారు. ఇప్పటికే పిటిషనర్ ఎన్జీటీకి వెళ్లగా డిస్మిస్ చేశారని ఈ సందర్భంగా ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

# ప్రకాశం జిల్లా సిద్ధం సభ వాయిదా

- మార్చి 2 నుంచి 10కి వాయిదా వేసిన నేతలు
- సిఎం ఢిల్లీ పర్యటనే కారణమని సమాచారం

**అమరావతి,ఫిబ్రవరి28(శ్రీచక్ర):**

ప్రకాశం జిల్లాలో వైఎస్ఆర్‌సీపీ నిర్వహించాలనుకున్న ఆఖరి సిద్ధం సభను ఆ పార్టీ వాయిదా వేసుకుంది. మార్చి రెండో తేదీన నిర్వహించాలనుకున్నారు. కానీ పదో తేదీకి వాయిదా వేస్తూ తాజా నిర్ణయం తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అపాయింట్‌మెంట్ కోసం సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారు. అపాయింట్‌మెంట్ లభించే అవకాశం ఉండటంతో సభను వాయిదా వేసుకున్న యట్లుగా వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే సీఎం జగన్మోహన్ రెడ్డి ఓ సారి ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. అప్పట్లో చంద్రబాబు కూడా ఢిల్లీ వెళ్లి బీజేపీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. తర్వాత బీజేపీతో పొత్తుల అంశంపై ఏపీలో విస్తృత ప్రచారం జరిగింది. అయితే ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. టీడీపీ ఎన్డీఏలో చేరుతుందన్న ప్రచారం జరుగుతోంది. కానీ ఏ విషయం ఖరారు కావడం లేదు. మొదటి జాబితాను టీడీపీ,జనసేన కలిసి ప్రకటించాయి. కానీ ఎంపీ అభ్యర్థుల ను మాత్రం ఖరారు చేయలేదు. టీడీపీని ఎన్డీఏలో చేర్చుకోవద్దని సీఎం జగన్ లాబీయింగ్ చేస్తున్నారని రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాము బీజేపీకి బయట నుంచి పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారని అంటున్నారు. ఎన్డీఏ కూటమిలో టీడీపీ చేరితే తాము మద్దతివ్వలేని పరిస్థితులు వస్తాయని వైసీపీ వర్గాలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. లోక్‌సభ సీట్లు ఎన్ని అన్న సంగతిని పక్కన పెడితే.. వైసీపీకి రాజ్యసభలో పదకొండు మంది సభ్యులుఉన్నారు. ఈ సంఖ్య బీజేపీకి మద్దతుగా ఉండటం చాలా అవసరం. రాజ్యసభల ఎన్డీఏకు పూర్తి మెజార్టీ రాదు. అందుకే.. వైసీపీని దూరం చేసుకునే ఆలోచనలో బీజేపీ లేదని అంటున్నారు. అయితే వైసీపీ ఎన్డీఏలో చేరే అవకాశం లేదు. కానీ బయట నుంచి గత ఐదేళ్లుగా పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచారు. అయితే సీఎం జగన్ ఢిల్లీ వెళ్లడానికి రాజకీయాలకు పెద్దగా సంబంంధం లేదని.. రాష్ట్ర అంశాలపైనే వెళ్తున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. వచ్చే రెండు నెలలు అత్యంత కీలకమైన సమయం.. అనేక పథకాలకు డబ్బులు ప్రజల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. మరో వైపు ఆర్థిక పరమైన సమస్యలు ఉన్నాయి. అప్పుల పరిమితి ముగిసింది. ఈ క్రమంలో..త అదనపు రుణాల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీతో సీఎం జగన్ భేటీ అవబోతున్నారని అంటున్నారు. మొత్తంగా ఎన్నికల షెడ్యూల్.. వచ్చే నెల పదో తేదీ తర్వాత రానుంది. ఈ లోపే ఏపీ రాజకీయాల్లో బీజేపీ పాత్రపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# కర్నాకట విధానసౌధలో పాక్ అనుకూల నినాదాలు

- నిజమని తేలితే చర్య తీసుకుంటామన్న సిఎం సిద్దరామయ్య

**బెంగళూరు,ఫిబ్రవరి28(శ్రీచక్ర):**

కర్ణాటక రాజ్యసభ ఎన్నికల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కొందరు పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేశారంటూ బీజేపీ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. బీజేపీ ఆరోపణలు నిజమని తేలితే ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నుంచి రిపోర్ట్ రావాల్సి ఉందని, దేశ వ్యతిరేక నినాదాలు చేయడం వాస్తవమని అందులో తేలితే ఆ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టే ప్రసక్తి లేదని చెప్పారు. బెంగళూరు సిటీ పోలీసులు మంగళవారం రాత్రి సుమోటో కేసు కూడా నమోదు చేసిన నేపథ్యంలో సిద్ధరామయ్య తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరిం చుకుంది. కాగా, విధానసౌధలో కాంగ్రెస్ మద్దతుదారులు పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలు చేశారని ఆరోపిస్తూ కర్ణాటక అసెంబ్లీ వెలుపల బీజేపీ మద్దతుదారులు నిరసనకు దిగారు. పాక్ అనూకూల నినాదాల ఘటనపై విధాన సౌధ పోలీస్ స్టేషన్‌లో కూడా బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై రాష్ట్ర హోం మంత్రి జి.పరమేశ్వర స్పందిస్తూ, టీవీ ఛానెల్స్ నుంచి వీడియో ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారని, తదుపరి విచారణ కోసం దానిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని చెప్పారు. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నాసిర్ హుసేన్ విజయం సాధించినట్టు అధికారులు ప్రకటించగానే విధానసౌధలో నాసిర్ వెనుకనే ఉన్న ఓ వ్యక్తి పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేసినట్టు బీజేపీ ఆరోపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలను హుసేన్ ఖండించారు. తన అనుచరులు నాసిర్ సాబ్ జిందాబాద్ అనే నినాదాలు మాత్రమే చేశారని చెప్పారు. పాక్ అనుకూల నినాదాల విషయంపై నేను ఇంటికి వెళ్తుండగా ఒక మీడియా సంస్థ నాకు ఫోన్ చేసి అడిగింది. జనం మధ్యలో నేను ఉన్నాను. అలాంటి నినాదాలు ఏవీ నేను వినలేదు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తారు' అని హుసేన్ తెలిపారు.

# పశుసంవర్ధకశాఖలో భారీ కుంభకోణం

- ఎసిబి అధికారుల దర్యాప్తు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

పశుసంవర్ధక శాఖలో భారీ కుంభకోణం జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఈమేరకు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసేందుకు సిద్ధమయ్యారు. ఆవుల కొనుగోలు నిమిత్తం ప్రభుత్వ నిధుల నుండి రూ. 8.5 కోట్లను గత ప్రభుత్వం విడుదల చేసింది. అయితే.. ఆవులు అమ్మిన వ్యాపారులకు మాత్రం 4 కోట్ల రూపాయలు మాత్రమే అకౌంట్లో జమయ్యాయని అధికారులు గుర్తించారు. మిగిలిన 4.5 కోట్లు బినామీ అకౌంట్స్ కి ముఠా సభ్యులు మళ్ళించారని సమాచారం. కాగా దీనిపై రైతులు నిలదీయడంతో కోటిన్నర రూపాయలను ముఠా సభ్యులు తిరిగి ఇచ్చినట్లు తెలియవచ్చింది. తమకు ఇంకా మూడు కోట్ల రూపాయలు పశుసంవర్ధక శాఖ నుండి రావాలంటూ ఏసీబీకి పుంగనూరు ఆవుల రైతులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# మేడిగడ్డకు కెసిఆర్ కూడా వెళ్లాలి

- కుంగిన తీరుపై ప్రజలకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచన

**హైదరాబాద్,ఫిబ్రవరి28(శ్రీచక్ర):**


భారాస నేతల మేడిగడ్డ బ్యారేజీ పర్యటనను స్వాగతిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఇంత భారీగా అవినీతి చేసి కూడా మేడిగడ్డకు వెళ్తామంటున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ జలసౌధలో ఆయన మాట్లాడారు. 'భారాస నేతల మేడిగడ్డ పర్యటనకు సహకరించాలని అధికారులను ఆదేశించాం. వారి తీరు 'ఉల్టా చోర్..' సామెతను గుర్తు చేస్తోంది. భారాస మేడిగడ్డ పర్యటనకు కేసీఆర్ సైతం వెళ్లాలి. కుంగిన ఆనకట్ట సాక్షిగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టవద్దని నిపుణుల కమిటీ సూచించింది. కాళేశ్వరం రూపంలో రాష్ట్రంపై మోయలేని భారం మోపారు. స్వతంత్ర భారతంలో ఇంత భారీ అవినీతి గతంలో ఎన్నడూ జరగలేదు. ప్రాజెక్టుల విషయంలో భారాస సర్కారు అవినీతిని కాగ్ ఎండగట్టింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా వివరించింది' అని చెప్పారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం చేసిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఇంకా ప్రాజెక్టులు పూర్తి కావడానికి లక్షాల 47 వేల కోట్లు కావాలన్నారు ఉత్తమ్. కాళేశ్వరంలో 25వేల కోట్లు పనులు ఎలాంటి డీపీఆర్ లు లేకుండా అలాట్ చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో 94 వేల కోట్ల రూపాయలు కాళేశ్వరం కోసం ఖర్చు చేసి ఐదేళ్లలో 160 టీఎంసీల నీళ్లను మాత్రమే లిఫ్ట్ చేశారని చెప్పారు. ఇందులో ఇరిగేషన్ కోసం వినియోగించింది కేవలం 65 టీఎంసీలే అన్నారు. బీఆర్ ఎస్ తన తప్పును కప్పి పుచ్చుకునేందుకే జిమ్మిక్కులు చేస్తుందన్నారు. మేడిగడ్డపై నిజాలు చెప్పకుండా తప్పుడు ప్రచారం చేస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీఆర్ ఎస్ నేతలు మేడిగడ్డలో పర్యటిస్తామంటున్నారు.. బీఆర్ ఎస్ అవినీతికి ప్రాజెక్టు ఎలా బలైందో చూసి రావాలని మేం స్వాగతిస్తున్నామన్నారు. తంత్ర భారతంతో ఇంత అవినీతి ఎప్పుడూ జరగలేదన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు ప్రాజెక్టులు డ్యామేజ్ అయ్యాయని.. ఆ ప్రాజెక్టుల్లో నీటి నిల్వ సాధ్యం కాదని.. మేడిగడ్డ సాక్షిగా ప్రజలకు బీఆర్ ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలన్నారు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్

**హైదరాబాద్,ఫిబ్రవరి28(శ్రీచక్ర):**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాట మారుస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందని బీసీ సంక్షే సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. మొత్తం 26 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా ఐదువేలు, పదివేల ఉద్యోగాలంటూ మోసపూరిత నాటకానికి తెరలేపుతున్నారని మండిపడ్డారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖలోని కొంత మంది అధికారుల మాటలు నమ్మి ప్రభుత్వం గుడ్డిగా ముందుకు వెళ్తుందని ఆరోపించారు.

# మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్ తిక్కారెడ్డికే ఇవ్వాలి





● **టీడీపీ మండల సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానం**

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :**

మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే సీటు తిక్కారెడ్డికే ఇవ్వాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబును డిమాండ్ చేశారు. బుధవారం పెద్దకడబూరులోని రమాకాంతరెడ్డి స్వగృహం నందు టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న అధ్యక్షతన టీడీపీ మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమాకాంతరెడ్డి మాట్లాడుతూ 2019 నుండి మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ గా తిక్కారెడ్డి నియోజకవర్గంలోని పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, మంత్రాలయం మండలాల్లోని టీడీపీ కార్యకర్తలకే కాకుండా పేద ప్రజలకు అండగా ఉంటూ టీడీపీ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. తిక్కారెడ్డికి ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ తరుణంలో సామాజిక న్యాయం పేరుతో టీడీపీ అధిష్ఠానం ఎమ్మెల్యే సీటు కేటాయింపులో దోబూచులాడడం సరికాదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు గెలిచే గుర్రాలకే సీట్లు కేటాయిస్తారని, ఇందులో భాగంగా ఎమ్మెల్యే సీటు తిక్కారెడ్డికే తప్పనిసరిగా వస్తుందని, కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని రమాకాంతరెడ్డి భరోసా ఇచ్చారు. తిక్కారెడ్డికి సీటు ఇవ్వకపోతే టీడీపీ మంత్రాలయం నియోజకవర్గంలో మరోమారు నష్టపోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. తిక్కారెడ్డికి వచ్చే ఎన్నికల్లో పెద్దకడబూరు మండలం నుండి 10 వేలు మెజారిటీ సాధించి పెడతామని ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ తిక్కారెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోతే మూకుమ్మడి రాజీనామాలకు వెనకాడమని హెచ్చరించారు. అనంతరం తిక్కారెడ్డికే మంత్రాలయం ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీడీపీ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానంపై సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జున, కోడిగుడ్ల ఏసేపు, దశరథ రాముడు, వీరేష్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, తలారి అంజీ, మీ సేవ ఆంజనేయులు, దాసప్ప రెడ్డి, నర్సిరెడ్డి, నరసన్న, ముక్కన్న, మహదేవ, తారాపురం నరసప్ప, రంగన్న, నరసయ్య, యోహాను, భీమ్ రాయుడు, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరులోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ప్రత్యేక అధికారిణి రుక్సానా పర్వీన్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యాలయ ఉపాధ్యాయ సిబ్బంది సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి రుక్సానా పర్వీన్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం అన్న శాస్త్రాలకు తల్లిలాంటిందని, విజ్ఞాన శాస్త్రంపై ప్రతి మంచి పట్టు సాధించాలని సూచించారు. విజ్ఞాన శాస్త్రానికి సీవీ రామన్ చేసిన సేవలను కొనియాడారు. మానవ జీవితంలో సైన్స్ ఒక భాగమన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఒక్కరు సైన్స్ పై అవగాహన కలిగి ఉండడం చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## టీజీ వెంకటేష్ కు మాతృవియోగం



**కర్నూలు, ఫిబ్రవరి 28(శ్రీచక్ర):**

మాజీ ఎంపి టీజీ వెంకటేష్ మాతృమూర్తి టీజీ గౌరమ్మ (96) ఇవాళ తెల్లవారుజామున 5.20 కి కాలధర్మం చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కోలుకోలేక స్థానిక గౌరిగోపాల్ ఆసుపత్రి తుదిశ్వాస విడిచారు. మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్ రెడ్డి, కోట్ల సుజాతమ్మ, మణిగాంధీ, మదన గోపాల్, కేడిసిసి బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయమ్మ, అవుకు జడ్పీటీసి చల్లా శ్రీలక్ష్మి, వైసీపి నాయకుడు ఆదిమూలపు సతీష్, పలువురు నేతలు, టీజీవి అభిమానులు, కార్యకర్తలు టీజీ గౌరమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

**ముగిసిన అంత్యక్రియలు..**

టీజీ గౌరమ్మ మృత దేహానికి స్థానిక జమ్మిచెట్టు వద్దనున్న సద్గురు దత్త కృపాలయం స్మశానవాటికలో ఇవాళ సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టీజీ వెంకటేష్, టీజీ రాఘవేంద్రయ్య, టీజీ భరత్ మరియు వారి కుటుంబసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిని కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని గంగులపాడు గ్రామంలో వారం క్రితం కురువ జయలక్ష్మి అనే గృహిణిని భర్త కురువ నాగేష్ అతి కిరాతకంగా అర్ధరాత్రి గొడ్డలితో నరికి హత్య చేశాడు. మృతురాలి ముగ్గురు పిల్లలు అనాధలుగా మారారు. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్ పర్సన్ భాగ్యమ్మ, మాజీ ఎంపిపి రఘురామ్ బుధవారం గంగులపాడులోని జయలక్ష్మి ఇంటికి వెళ్లి ఆమె పిల్లలను పరామర్శించారు. తక్షణమే పిల్లలకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




**పెద్దకడబూరు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ భాషా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలో జరుగుతున్న ప్రతి విషయం వెనుక శాస్త్రీయత దాగి ఉంటుందనేది పరిశీలన, ప్రయోగాల ద్వారానే నిరూపించవచ్చని తెలిపారు. సర్ సివి రామన్ ఎఫెక్ట్ భారతదేశానికి ఎంతో మంచి పేరు తెచ్చిందన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో చదివితే ఎన్నో కొత్త ఆవిష్కరణలకు బీజం పడుతుందన్నారు. విద్యా ర్థులలో సైన్స్ పట్ల ఆసక్తి కలిగేలా చేయాలన్నారు. సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. అనంతరం వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గుంటెప్ప, ఉసేని, నాగ జ్యోతి, సునీత, మాలతి, రాజేంద్రప్రసాద్, విజయ్ కుమార్, మహబూబ్ బాషా, కిరణ్ కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :**






పెద్దకడబూరు మండలంలోని చిన్నకడబూరు గ్రామంలో బోయ ఎంకోబకు చెందిన గుడిసె షాట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంభవించి బుధవారం గుడిసె దగ్ధమయింది. గుడిసె మీద వెళ్లిన తీగెకు షాట్ సర్క్యూట్ వచ్చి పెద్ద మంటలు రేగాయి. చుట్టుప్రక్కల వారు అప్రమత్తం అయ్యేలోగా గుడిసె మంటల్లో పూర్తిగా కాలిపోయింది. గుడిసెలోని రూ. 50 వేల నగదు, బట్టలు, సామాగ్రి కాలి బూడిద అయ్యాయి. ఎంకోబ కుటుంబం కట్టుబట్టలతో వీధిన పడింది. ఆపన్నహస్తం కోసం ఎంకోబ కుటుంబం ఎదురుచూస్తున్నారు.

## టీడీపీలోకి వలుసలు

**కల్లూరు, ఫిబ్రవరి 28(శ్రీచక్ర) :**



ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అనుచరులు దొడ్డిపాడు గ్రామం వైసీపీ ముఖ్య నాయకులు సయ్యద్ హుస్సేన్,హుస్మన్ బాషా తో పాటు,30 కుటుంబాలు వైసీపీ పార్టీ నీ వీడి టీడీపీలో చేరిక.. పాణ్యం నియోకవర్గం కల్లూరు మండలం దొడ్డిపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సయ్యద్ హుస్సేన్,హుస్మన్ బాషాతో పాటు,30 కుటుంబాలు కల్లూరు మండలం నాయకులు పుసులూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరిత రెడ్డి సమక్షంలో టీడీపీ చేరారు, వీరందరినీ చరితమ్మ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి,ఆహ్వానించి వారికి స్వాగతం పలికారు. పార్టీ లో చేరినవారు యస్ నజీర్ బాషా,జిలాన్ బాషా,నూర్ బాషా,పి సిలార్ బాషా,యస్ ఖాసిం, బందే నవాజ్,పి మిన్నల్ల,పి నబీ రసూల్,ఆటో శెక్షా,యస్ నబి రసుల్,దస్తగిరి, మిన్నల్ల,యస్ మసూం వలి,చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి , తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, పెద్దటేకూరు సాయి తరుణ్ రెడ్డి, దొడ్డి పాడు గ్రామం నాయకులు మహబూబ్ బాషా,ఖాజా హుస్సేన్,సయ్యద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



## వీకర్ సెక్షన్ కాలనీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ప్రహరీ గోడను నిర్మించాలి

**కర్నూలు, ఫిబ్రవరి 28(శ్రీచక్ర):**




కర్నూల్ నగర పరిధిలో గల పెద్దపాడు రోడ్డులో ప్రధాన రహదారి లో ఉన్నటువంటి పురాతన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ప్రహరీ గోడను రోడ్లు భవనాల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు నిర్మించేలా కృషి చేసి దేవాలయ అభివృద్ధి తోడ్పడాలని బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ తూముకుంట ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా పురాతన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ప్రహరి గోడ ను తొలగించాలని రోడ్ల భవనాల శాఖ అధికారులు ఆలయ కమిటీ వారికి సూచించగా ఆలయ కమిటీ వారు విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ప్రతినిధులను సంప్రదించగా ఆలయ కమిటీ వారిని ఒప్పించి ప్రహరీ గోడను, దేవాలయ అభివృద్ధికి స్థానిక కాంట్రాక్టర్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సహకరిస్తారని తెలియజేయడం జరిగిందనీ ప్రహరీ గోడ నిర్మించిన తర్వాతనే ప్రధాన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆలయాన్ని సందర్శించిన వారిలో విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి ఈపూరి నాగరాజు, బజరంగ్ దళ్ నగర కన్వీనర్ తెలుగు భగీరథ, బజరంగ్ దళ్ నాయకులు సాయిరాం, గుజరాతి సురేష్, హరి కృష్ణ, ప్రకాశ్ సింగ్, భాస్కర్, దేవాలయ కమిటీ ప్రతినిధులు దాదేపోగు అయ్యన్న, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి ఓటు వేసి యువత భవిష్యత్తు కాపాడుకోండి

- టీడీపీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 28, (శ్రీచక్ర):

టిడిపికి ఓటు వేస్తే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని 41వ వార్డు రిషి అపార్ట్మెంట్ వద్దబాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్, రాజుపాలెం మండలం మాజీ ఎంపీపీ శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ పట్టణ అధ్యక్షులు ఈ. వి. సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గంజికుంట ఆంజనేయులు, గంజికుంట కృష్ణవేణి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, 9 వార్డ్ ఇంచార్జి బిటెక్ బాషా, 8 వార్డ్ ఇంచార్జి చెన్నయ్య, 18 వార్డ్ ఇంచార్జి ఖాదర్ బాషా, షేక్ అన్సర్, పూల బాషా, ముక్తుజ్ హుస్సేన్, బాషా, 19 వార్డ్ కౌన్సిలర్ షేక్ మునీర్, విమల్, పీటర్ రఫీ, 13 వార్డ్ ఇంచార్జి షబ్బీరి, 23,24, వార్డ్ ఇంచార్జి టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖలీల్ భాషా, షేక్ ఖాదర్ వల్లి, జనసేన ప్రోగ్రాం కమిటీ మెంబర్ జిలాన్ భాష , కడప జిల్లా పార్లమెంటు మైనారిటీ సెక్రటరీ మహబూబ్ బాషా, బీటెక్ భాష, ఖలీల్, బషీర్, రసూల్, దాదా పీర్, మైను, మస్తాన్, సారధి నాయుడు, గుర్రం రవి జన సేన వంశీ, దస్తగిరి, నిజాం జన పెద్దలు వంశీ, నాయబ్ రసూల్,ఉమా రెడ్డి వెంకటరమణ నాయుడు, రమణారెడ్డి, కృష్ణయ్య నాయుడు, జయరాజ్, హిదాయత్, పొద్దుటూరు తెలుగు యువత కార్యదర్శి,టీడీపీ మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అగస్త్యేశ్వరాలయ పాలకమండలి ఆలోచనలు ప్రశంసనీయం

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 28,(శ్రీచక్ర):

గత, ప్రస్తుత అగస్త్యేశ్వరాలయ పాలకమండలి వారి ఆలోచనలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభినందించారు. బుధవారం ఆయన పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన గోశాలను, వాహనశాలను, వేద పాఠశాలను ప్రారంభించారు. ముందుగా ఆయనను ఆలయ పాలకమండలి ఛైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు సాదరంగా ఆహ్వానించి, ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. ఎమ్మెల్యే అగస్త్యేశ్వర స్వామిని, రాజరాజేశ్వరీదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గోశాలను ఏర్పాటు చేసి గో సంరక్షణ చేయడం ఆనందకరమని, అలాగే తమ ఆలయంలో అగస్త్యేశ్వర స్వామి ఉత్సవాల కోసం వాహనాలు సిద్ధం చేయించడం, వాహనశాలను ఏర్పాటు చేయడం, వేద విద్యార్థుల కోసం వేద పాఠశాల ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ శంకరబాలాజీ, ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, శివాలయం పాలక మండలి ఛైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, మాజీ పాలకమండలి ఛైర్మన్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 28, (శ్రీ చక్ర)



టిడిపి ప్రభుత్వంలో ప్రొద్దుటూరును ప్రస్తుతం తమ ప్రభుత్వంలో ప్రొద్దుటూరులో జరిగిన అభివృద్ధిని చూసి వైసిపి ప్రభుత్వంకు ఓటు వేసి ప్రొద్దుటూరులో వైసిపి జెండా ఎగరవేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం 13వ వార్డులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో 13వ వార్డులో ప్రతి గడప నుండి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి అపూర్వ ఆదరణ లభించింది. ఎమ్మెల్యే రాచమల్లు ప్రత్యేక చొరవతో 13వ వార్డులో అభివృద్ధి, ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలు చేరడంతో ప్రజలు తిరిగి వైసీపీ పాలన కోరుకుంటున్నామని తెలపడం విశేషం. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 13వ వార్డులో 24 కోట్ల రూపాయల సంక్షేమం, దాదాపు 40 లక్షల అభివృద్ధి పనులు నిర్వహించామని తెలిపారు. ఈ వార్డులో ప్రజలు డ్రైనేజీ సమస్యను ప్రస్తావించారని, త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, 10 వార్డు కౌన్సిలర్ గర్సపాటి లక్ష్మీదేవి, 12వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పీఏసీ చైర్మన్ కాకర్ల నాగ శేషారెడ్డి, మహిళా నాయకురాల్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీరు తప్పు చేయలేదు అని ఖురాన్ మీద ప్రమాణం వేస్తారా

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 28,(శ్రీ చక్ర) :



మీరు తప్పు చేయలేదని ఖురాన్ మీద ప్రమాణం వేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం స్థానిక 13వ వార్డులో ప్రచారం అనంతరం ఆయన మాట్లాడుతూ మినర్వా టైర్స్ ఉమర్, అతని సోదరులు వైసీపీ సానుభూతి పరులని, ఈ కారణంగానే ఒక స్థల వివాదంలో వారిని పిలిపించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి. ఎస్. ముక్తియార్ కొర్రపాడు రోడ్డు లోని అన్న క్యాంటీన్ కు పిలిపించి దుర్భాషలాడి, దూషించి భయాందోళనలకు గురి చేయడంతో పాటు అతనితో పాటూ ఖలీల్, ఆజాద్, దాదాపీర్ తదితరులతో కలిసి దాడి చేయించారని, ఈ విషయమై తన వద్ద సిసి టివి ఫుటేజ్ వుందని వివరించారు. దాడి విషయాన్ని తాను నిరూపిస్తావని, అవసరమైతే ఖురాన్ పై ప్రమాణం కూడా చేస్తానని స్పష్టం చేశారు. దాడి చేయలేదని ముక్తియార్ ఖురాన్ పై ప్రమాణం చేయగలడా అని ప్రశ్నించారు. ఈ దాడి సురేష్ నాయుడు, లింగారెడ్డి సమక్షంలోనే జరిగినా, వారు పాల్గొన లేదని స్పష్టం చేశారు. ముక్తియార్ ఇప్పటికైనా ఆ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పి ఎస్ కాజా మొహద్దీన్. వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి మాజీ కౌన్సిలర్ గాండ్ల నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెంలో ఘనంగా టైలర్స్ డే

యర్రగొండపాలెం, ఫిబ్రవరి28 (శ్రీచక్ర) :







టైలర్స్ డే సందర్భంగా యర్రగొండపాలెం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై టైలర్స్ అందరూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక టైలర్స్ అసోసియేషన్ భవనం వద్ద జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా టైలర్స్ డే ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. టైలర్స్ అందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కారించుకొవాలని వారు కొరారు.

## భూ బకాసురుల చేతిలోకి ప్రభుత్వ భూమి?

- తహసీల్దార్ పెట్టిన బోర్డు తొలగించిన భూ బకాసురులు
- సింగరాయకొండ రెవెన్యూ అధికారులంటే భయం లేని బకాసురులు
- రాత్రికి రాత్రి బోర్డ్ లు మాయం

కొండేపి, ఫిబ్రవరి28 (శ్రీచక్ర) :





సింగరాయకొండ మండలం కనుమళ్ళ గ్రామం పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 327 లో ప్రభుత్వ భూమిని కొంతమంది భూకబ్జాదారులు ఆక్రమించుచుండగా భూమిని కాపాడాలని పత్తిపాటి వెంకట్రావు ఖాజా హుస్సేన్ అను ఇద్దరు సోమవారం స్పందనలో అర్జీ ఇవ్వగా జాయింట్ కలెక్టర్ స్పందించి సింగరాయ కొండ ఎమ్మార్వో కు ఆ స్థలములో బోర్డు పెట్టాలని ఆర్డర్ పాస్ చేశారు.ఎమ్మార్వో అర్జీ పరిశీలించి వీఆర్వో చేత 327లో బోర్డు పెట్టించి రాత్రికి రాత్రి ఎమ్మార్వో మళ్లీ బోర్డు తీపిచ్చారు. జాయింట్ కలెక్టర్ మాట కూడా లెక్కచేయకుండా వీఆర్వో ఎమ్మార్వో ఇద్దరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొంతమంది నాయకులు ఎక్కడ గవర్నమెంటు ఎస్సీ పొలాలు ఎక్కడ కాళీ ప్లాట్లు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు అధికార పార్టీ అన్నదండలతో ల్యాండ్ దొరికితే ఆ భూమిని భూకబ్జా చేస్తూ దొంగ పట్టాలు పాస్ పుస్తకాలు సృష్టిస్తూ అధికార పార్టీ నాయకుల అండదండలతో ఎమ్మార్వో కాసులకు కక్కుర్తి పడి విపరీతమైన భూకబ్జాలు జరుగుతున్నా కూడా పట్టించకుండా పగులు బోర్డులు పెట్టి రాత్రి పీకేయడం ఎమ్మార్వో ఇస్తారాజ్యంగా సాగుతుంది .నేనే రాజు నేనే మంత్రి అంటూ భూకబ్జాదారులతో కమ్మక్కై విపరీతమైన దోపిడీలకి పాల్పడారు. తాసిల్దార్ ట్రైనింగ్ కి వెల్లి నప్పుడు డి.టి చేతి వాటం తో అన్ని జరిగిపోయాయి. తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్, వీఆర్వో పై కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులు తగు చర్య తీసుకోవాలని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని గ్రామ ప్రజలు తరుపున ఎస్కె ఖాజా హుస్సేన్, ప్రత్తిపాటి వెంకట్రావు కోరుతున్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో గూడూరి ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి28 (శ్రీచక్ర) :

దోర్నాల మండలం జమ్మి దోర్నాల గ్రామం మరియు ఎస్సీ పాలెం లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరుషణ బాబు ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిస్టో లో భాగంగా టిడిపి అధికారంలోకి వచ్చాక మహాశక్తి పథకం ద్వారా మహిళలకు మరియు ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో దోర్నాల మండల టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శివం ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి



ప్రకాశం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :

శివం సేవలు అనిర్వచనీయం, అభినందనీయం అని ఒంగోలు పార్లమంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. అనాథలు, నిరుపేదలకు శివం ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయం అని, సమాజంలో ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకం అని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట అన్నారు. బుధవారం ఆయన ఒంగోలు సంతపేటలోని శివం అనాథ శరణాలయాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా ఆయనకు శివం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకగా, వెంకయ్య స్వామి, కాశీ విశ్వేశ్వర స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దివంగత పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బిరామి రెడ్డి చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా శరణాలయంలోని అనాథలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందించి, శామ్యూల్ అనే దివ్యాంగుడికి మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేసిన మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాగుంట కుటుంబం ప్రజా సేవకే అంకితమయ్యిందని, సామాజిక సేవ చేసే వారికి తాను అండగా ఉంటానన్నారు. నిత్యం కొన్ని వందల మందికి అన్నదానం చేయటం ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన పని అయినప్పటికీ దానిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న శివం ఫౌండేషన్ అధ్యక్షుడు, ఇతర సభ్యులు అభినందనీయులు అని మాగుంట పేర్కొన్నారు. అనంతరం ఆయనను ఫౌండేషన్ తరపున శాలువా, పూల దండతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, సిటిజెన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు , మండవ లావణ్య, చెరుకూరి లక్ష్మి, వడ్డెంపూడి సుజాత రావు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ అలోచనలు రావాలి

**డీఈవో కే నారాయణ రావు**

**చీరాల, ఫిబ్రవరి28 (శ్రీచక్ర) :**

బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని అప్ కాస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్లు సైన్స్ లో వివిధ రకాల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా వాడరేవులో జరిగిన కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులు నిశిత పరిశీలన, ప్రయోగాలపై ఆసక్తిని పెంపొందించు కోవాలన్నారు.సైన్స్ అభివృద్ధితోనే దేశాభివృద్ధి ఆధారపడిందన్నారు.విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథం అలవర్చేందుకు సైన్స్ పోటీలు నిర్వహిస్తునట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచే పరిశోధనలను ప్రోత్సహించినట్లయితే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టడానికి సైన్స్ ప్రాజెక్టులతో కూడిన విజ్ఞాన మేళా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.సైన్స్‌ను మానవాభివృద్ధికి ఉపయోగప డేటట్లు చేయడం బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఉపాధ్యాయులంతా విద్యార్థులను అన్ని సైన్స్ కార్యక్రమంలో పాల్గొనేటట్లు ప్రోత్సహించాలని సూచించారు.జిల్లాలో అన్ని సైన్స్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న మంత్రాలు,మూఢనమ్మకాలు, బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.విద్యార్థులు శాస్త్రీయ ధృక్పథం,ప్రశ్నించే తత్వం పెంపొందించాలని సూ చించారు.విద్యార్థుల్లో సైన్స్‌పై అభిరుచి పెంపొందించడానికి సైన్స్ ప్రతిభా పరీక్షలు దోహద పడతాయని అన్నారు.ఏపీ శాస్త్ర సాంకేతిక మండలి,జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు బహుమతులు,ప్రశాంస పత్రాలు అందజేశారు.విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాన్ని శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేసి గొప్ప పరిశోధకులుగా ఎదగాలన్నారు. నేడు శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనదేశంలో అగ్రదేశాలతో పోటీపడి ముందుకు సాగుతుందన్నారు.విద్యార్థులు రూపొందించిన ఈ ప్రయోగాలు భవిష్యత్తులో ప్రపంచానికి దిశా నిర్దేశం కావాలని అన్నారు. విద్యార్థుల్లో అపారమైన సృజనాత్మక శక్తి దాగి ఉందని,ప్రోత్సహిస్తే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో సాదిక్ మహమ్మద్, ప్రధానోపాధ్యాయులు పి. రాధారాణి,ఎపి కాస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## గౌతమి స్కూలులో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు



**చీరాల, ఫిబ్రవరి28 (శ్రీచక్ర) :**

సైన్స్ దినోత్సవం సందర్భంగా చీరాల గౌతమీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శ్రీ గౌతమి ఈ టెక్నో స్కూల్ నందు సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.ఈ క్రార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైట్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ పాల్గొని సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన పలు ప్రాజెక్టులను ఆయన సందర్శించి విద్యార్థులను ఆయా ప్రాజెక్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు చేసిన పలు ప్రాజెక్టులు చూస్తుంటే వారు భవిష్యత్తులో మంచి సైంటిస్టులు అవుతారనే భావన కలుగుతుందన్నారు.చిన్న వయస్సు నుండే విద్యార్థుల్లో సృజనాత్మక పెంపొందే విధంగా విధ్యాబోధన చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని డాక్టర్ ప్రశాంత్ అభినందించారు.ఈ కార్యక్రమంలో గౌతమి విద్యాసంస్థల అధినేత ముట్టే వెంకటేశ్వర్లు(ఎం.వీ), ప్రిన్సిపల్ రూఫాస్,మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యముతో మృతి చెందిన ఘంట నారాయణరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించిన తాటిపత్రి చంద్రశేఖర్

**ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి28 (శ్రీచక్ర) :**



అనారోగ్యంతో మృతి చెందిన ఘంట చిన్న నారాయణరెడ్డి భౌతిక కాయాన్ని వైసీపీ ఎర్రగొండపాలెం ఇంఛార్జి తాటిపర్తి చంద్ర శేఖర్ దర్శించి నివాళులు అర్పించారు. బుధవారం యర్రగొండపాలెం నియోజకవర్గం త్రిపురాంతకం మండలం గణపవరం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఘంట చిన్న నారాయణరెడ్డి భౌతిక కాయానీ సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించి మట్టి ఖర్చులకు తాటిపత్రి చంద్రశేఖర్ సాయం చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే మేకపాటి



**మర్రిపాడు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :**

మర్రిపాడు మండలంలోని నందవరంలోని శ్రీ విశాలాక్షీ సమేత శ్రీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం నిర్వహించిన విశేష పూజల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు.విశ్వేశ్వరస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, జీవధ్వజ, కుంభాభిషేక, నాగప్రతిష్ట కార్యక్రమాలను గత శనివారం నుండి నిర్వహిస్తూ బుధవారం ముగించారు. ఈ ప్రతిష్టా మహోత్సవాల అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణ కంభంతో ఆహ్వానం పలికారు. విశ్వేశ్వరస్వామి దేవాలయంలో స్వామి, అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ఎమ్మెల్యే మేకపాటి పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.బ్రహ్మశ్రీ వేద మూర్తులైన ఏలూరిపాటి మారుతిశర్మ బ్రహంత్వంలో సురభి బాలంగంగాధర శర్మ కల్లూరు రాఘవేంద్ర, కల్లూరు రామప్రసాద్, కల్లూరు రామచంద్రయ్య శర్మల పర్యవేక్షణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మేకపాటి కుటుంబసభ్యులు కర్తలుగా అన్నదాన కార్యక్రమాన్న నిర్వహించారు.

## శ్రీ గాయత్రి స్కూల్ లో సైన్స్ డే సంబరాలు



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు మధ్యాహ్నం 12 గంటలకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు సుమారు 40 సైన్స్ మోడల్స్ ను విద్యార్థులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని సైన్స్ ఆవిష్కరణలపై,సైన్స్ నాలెడ్జ్ ద్వారా భావి భారత శాస్త్రజ్ఞులుగా ఎదగాలని ఆకాంక్షించారు.మరో అతిధి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కోదండరామ్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ను ఇష్టపడి పరిశోధనలపై వెళ్ళాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ స్టాఫ్ మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి గారు,అతిథులు కడివేటి చంద్రశేఖర్, కోదండరామ్, ఉపాధ్యాయులు గిరిధర్, రాఘవయ్య, నాసిరా, వాసు,మస్తాన్ బీ, సమ్రీన్, యల్లయ్య,మంజుల,హరిత,నవీనా,స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

## వింగ్స్ సేవా సంస్థ ద్వారా వ్యాధిగ్రస్తులకు నిత్యావసరాల పంపిణీ




**ప్రకాశం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**

ఒంగోలు వింగ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రెసిడెంట్ చింతపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు బియ్యం 10 కిలోలు, చింతపండు, కందిపప్పు,నూనె,కిలో చొప్పున వింగ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ గుడివాడ బాబ్జి, వేటపాలెం ఇంఛార్జి సి.హెచ్. ఎలీషా పంపిణీ చేశారు, సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత వహించాలనీ ప్రాజెక్ట్ మేనేజర్ బాబ్జి అన్నారు.,మా సంస్థ ద్వారా ప్రతీ నెలా 405 కుష్ఠ,క్యాన్సర్, ఎయిడ్స్, దివ్యాంగులు అభాగ్యులైన రోగుల కుటుంబాలకు బాపట్ల, వేటపాలెం, చిన్నగంజాం , ఒంగోలు ప్రాంతాలలో సాయం అందిస్తున్నామని ప్రాజెక్ట్ మేనేజర్ బాబ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో వింగ్స్ వైస్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున రావు , కళ్యాణ్ కుమార్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చుండూరు నాగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ



**చీరాల, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :**

చుండూరు నాగయ్య స్పూర్తితో ప్రజా సేవలో ముందుకు సాగుతానని కొత్త పేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు అన్నారు.బుధవారం టైలర్స్ డే సందర్భంగా కొత్తపేటలోని సీతారామనుజమ్మ కళ్యాణమండపంలో చుండూరు నాగయ్య చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవ చేయడం చుండూరు వాసుకే సొంతమని అన్నారు.రాజకీయ పదవుల కోసం ప్రాకులాడే నేటి ఆధునిక సమాజంలో నిస్వార్థముగా సేవ చేయడం వాసు కె చెల్లిందన్నారు.గతంలో సర్పంచిగా ఉన్న సమయంలో వాసు ప్రజల వద్దకే పాలన లాగా ప్రజలు ఆయన వద్దకు రాక మునుపే ఆయన సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడి ప్రజల వద్దకు వెళ్ళేవారని అన్నారు.నిస్వార్థ సేవ చేయడం వాసుకే చెల్లిందని,కొత్తపేట ప్రజలకు ముందు ముందు మరెన్నో సేవకార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా చుండూరు వాసు మాట్లాడుతూ...రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నానని,తన తండ్రి నుంచి నేర్చుకున్న విలువలను జీవితకాలం పాటిస్తానని అన్నారు. రాబోయే రోజులలో విద్య లేని పేదలకు పశువులను పంపిణీ చేయాలని ఆలోచనతో ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకతోటి బాబురావు,దామర్ల శ్రీ కృష్ణ, దళిత మహాసభ నాయకులు మాచవరపు జులియన్,ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు మోహన్ కుమార్ ధర్మ,కుల వివక్ష పోరాట సమితి నాయకులు లింగం జయరాజు,పీర్లి రత్నం,పులిపాటి బాబురావు,ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా అధునాతన సాంకేతికత తెలుసుకుంటారు : సీఐ జగదీష్

**ప్రకాశం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి28 (శ్రీచక్ర) :**



స్థానిక ఒంగోలు గోపాల్‌నగర్ నారాయణ ఇ టెక్నో పాఠశాల ప్రాంగణం లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్బంగా విద్యార్దులు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్దులు వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా అధునాతన సాంకేతికత తెలుసు కొంటారనీ సి ఐ జగదీష్ అన్నారు. అందులో బాగముగా విద్యార్థులు ప్రతి తరగతి నుండి తమదైన రీతిలో సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు స్థానిక సీ.ఐ జగదీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఏ.జీ.ఎం పెద్దిరెడ్డి, ప్రిన్సిపాల్ సుందర్ మరియు గోరంట్ల బీఈడీ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. విద్యార్థుల ప్రాజెక్టుల నిర్మాణాన్ని సహకరించిన పాఠశాల సిబ్బందిని తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ సుందర్ అభినందిచారు.

# ఉదయగిరి నూతన అభ్యర్థి కాకర్ల సురేష్‌ను కలుస్తున్న నేతలు





- పార్టీ నిర్ణయమే శిరోధార్యం అంటూ ముక్తకంఠంతో సంఘీభావం తెలుపుతున్న తెలుగుదేశం పార్టీ నేతలు
- మండలం నుంచి అత్యధిక మెజారిటీతో కానుకగా ఇస్తాం అంటున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు
- ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ట్రస్ట్ అధినేత , నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్

**ఉదయగిరి/వింజమూరు ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో గత రెండు రోజులుగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ కార్యాలయానికి తెలుగుదేశం పసుపు సైనికులు తరలి వెళ్లి అభినందనలు తెలియజేస్తున్నారు. మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి పూలమాలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని యార్రంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాకర్ల సురేష్ ను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో మండలంలోని నాయకులు కార్యకర్తలు ఏకమై తరలివెళ్లి తమ సమస్యలను ఒక్కొక్కటిగా వివరిస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తానని ముఖ్యంగా కష్టకాలంలో ప్రజలకు కార్యకర్తలకు అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. గత నాలుగున్నర సంవత్సరం గా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడినట్టు నుంచి మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులపై కార్యకర్తల పై పెట్టిన అక్రమ కేసులు, పలువురి నాయకులు కార్యకర్తల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు అలాగే మండలంలో వైఎస్ఆర్సిపి అరాచకాలు దౌర్జన్యాలు ఆయనకి వివరిస్తూ అనాదిగా పార్టీని నమ్ముకున్న నాయకులు కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తపరుస్తూ తమ బాధను వినిపించుకుంటున్నారు. ఎంతోమంది నాయకులపై అక్రమ కేసులు బనాయించి దౌర్జన్యాలకు పాల్పడుతూ బెదిరిస్తూ తీవ్ర మనోవేదనకు గురి చేశారని పలువురు నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం అభ్యర్థి కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని వెళ్లారు. మండలం నుంచి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు కాకుళ్ల వెంకటరత్నం, పావులూరి రవీంద్రబాబు, పావులూరి మాలకొండయ్య, పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు వేమూరి మధు, కాకర్ల మహేష్, రాష్ట్ర రైతు నాయకులు పూర్ణచంద్రరావు తదితరులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు ఉదయగిరి నియోజకవర్గం నుంచి నూతన అభ్యర్థిగా కాకర్ల సురేష్ ను ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తమ మండలానికి చెందిన నేత గత ఏడాదిన్నరగా నియోజకవర్గంలో అన్ని మండలాల్లో తన సేవా కార్యక్రమాల ద్వారా ఎంతోమంది నిరుపేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా ట్రస్ట్ కార్యక్రమాలలో నిత్యం గ్రామ గ్రామానికి సేవా కార్యక్రమాలతో ప్రజలతో మమేకమై పేద బడుగు బలహీన వర్గాల బాధలను తెలుసుకొని ముఖ్యంగా వెనకబడిన ఉదయగిరి ప్రాంతంలో వైద్య సేవలు అందుబాటులో లేక నిరుపేద ప్రజలు వైద్యం నిమిత్తం వేలు లక్షలు పెచ్చించి ప్రజలు అప్పులు బాధపడుతున్నారని అంతేకాకుండా వివిధ రకాల టెస్టులు భారీ స్థాయిలో ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఇక్కడ ఉందని గుర్తించి నియోజకవర్గంలో అన్న ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ఏర్పాటు చేసి గ్రామ గ్రామానికి విస్తరించి వైద్య పరీక్షలు చేయడమే కాకుండా ఉచితంగా మందులు పంపిణీ చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారని అన్నారు. అంతేకాకుండా యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పనకు వివిధ రకాల శిక్షణ తరగతులు ముఖ్యంగా టైలరింగ్ బ్యూటీషియన్ డ్రైవింగ్ తదితర కోర్సులు ఉచితంగా అందిస్తూ తద్వారా స్వయం ఉపాధి కల్పనకు చేయూతనందిస్తున్నారని అన్నారు. వింజమూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన రుచికరమైన భోజనం అందిస్తున్నారని గుర్తు చేశారు. ఇలా అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం గ్రామీణ ప్రజలతో మమేకమై వారి యొక్క కష్టాలు తెలుసుకోవడమే కాకుండా నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పడుతున్న కష్టాలు తెలుసుకొని కష్టాల్లో ఉన్న కార్యకర్తకు అండగా నిలుస్తూ తనదైన శైలిలో నియోజకవర్గ ప్రజలకు చేరువయ్యారు అని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ముఖ్యంగా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడేందుకు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త సైనికుల్లాగా పనిచేసి మన నాయకులు యువ నాయకులు కాకర్ల సురేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు కు కానుకగా ఇవ్వాలని అందుకోసం ఊరు వాడ వీధి ఏకమై రా కదలి రావాలని అంటున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్యామ్ , పేరం సుధాకర్ రెడ్డి, కాకుల్లు వెంకటేశ్వర్లు, గుర్రం కొండలరావు, జి రాయుడు, బాబు తదితర మండల నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## బూత్ కన్వీనర్లుతో మేము సిద్ధం-మా బూత్ సిద్ధం కార్యక్రమం




**గూడూరు, ఫిబ్రవరి 28(శ్రీచక్ర) :**

గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో వైకాపా అద్వర్యంలో మేం సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా బూత్ కన్వీనర్లకు సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, సర్వేపల్లి నియోజకవర్గ అబ్జర్వర్ కోదూరు కల్పలత తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీ ధర్ మాట్లాడుతూ...వచ్చే ఎన్నికలకు రానున్న 45 రోజులు ఎంతో ముఖ్యమని తెలిపారు.బూత్ కన్వీనర్లు ఇప్పటినుండి పనిచేయాలన్నారు.ప్రస్తుతానికి గంట సేపు పనిచేయాలని,ఆ తరువాత గంటలు పెంచుకుందామన్నారు.ఓటరు జాబితాలను నిశితంగా పరిశీలించారు.మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ...అందరం కలిసి కట్టుగా ఈ 45 రోజులు కష్టపడి పనిచేద్దామని పిలుపు నిచ్చారు.సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా ఈ 45 రోజులు గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.ఎవరినీ విమర్శించాల్సిన అవసరం లేదని,మన ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళితే విజయం మనదేనని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లుగా ప్రతి గడపకు వెళ్ళి..సంక్షేమ పథకాలు అందాలంటే వైకాపాను గెలిపించాలని కోరుదామని దేవసేనమ్మ వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అద్యక్షుడు బోమిడి శ్రీనివాసులు, నాయకులు నశిన నాగులు,రాజారెడ్డి,శ్రీనివాసులు,ఎంపిపి గురవయ్య, రమేష్, కోదండ రామయ్య, సురేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సునీల్ రెడ్డి, గోపాల్ యాదవ్, సాయి, ముని, మైనార్టీ నాయకులు మగ్దుం మొహిద్దిన్, అజీజ్ ఖాన్, జహీర్, హాషిం, అహ్మద్ భాషా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల దాహార్తిని తీర్చిన పూర్వ విద్యార్థి మట్టం శ్రావణి రెడ్డి



**గూడూరు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):**

గూడూరు మండలం చెన్నూరు గ్రామంలో బాలికల ఉన్నత పాఠశాలలో బోర్ పాడవడంతో పిల్లలకు నీరు లేక చాలా ఇబ్బంది పడ్డారు ఆ సమయంలో పాఠశాల పూర్వ విద్యార్థి మరియు మాజీ మండల ఉపాధ్యక్షురాలు మట్టం.శ్రావణి రెడ్డి కి విషయం తెలుపగా ఆమె స్పందించి 30,000 రూపాయలు వెచ్చించి బోర్ వేయించడం జరిగింది.ఆమెకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మొమోలాజాన్,ఉష మరియు సిబ్బంది అందరూ కృతజ్ఞతలు తెలియచేశారు ఈ సందర్భంగా మట్టం.శ్రావణి రెడ్డి మాట్లాడుతూ మండలం లో నే మొదటి స్థానంలో మా చెన్నూరు పాఠశాల నిలిచేలా ఇక్కడి సిబ్బంది పనిచేయడం నాకు చాలా గర్వంగా ఉంటుంది అని,అలాగే నేను చదువుకున్న పాఠశాలకి ఋణం తీర్చుకునే ఏ అవకాశం వచ్చినా దాన్ని వదులుకోనని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ చక్కగా చదువుకొని పాఠశాలకు,తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకువచ్చేలా ప్రయత్నించాలని తెలిపారు.

## వైకాపాలో చేరిన మాజీమంత్రి గొల్లపల్లి

**అమరావతి, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):**

తెలుగు దేశం పార్టీకి భారీ షాక్ తగిలింది. పార్టీని వీడిన మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు.. వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం మధ్యాహ్నం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో సూర్యారావు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. అయితే.. టీడీపీలో నిబద్ధతతో పని చేసిన తనని మెడబట్టుకుని గెంటేశారని మీడియా ముందు సూర్యారావు వాపోయారు. నిబద్ధతతో పని చేసిన నన్ను టీడీపీ దారుణంగా అవమానించింది. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఉంటే ఉండు.. పోతే పో అన్నట్లు చూశారు. అధికారం కోసం చంద్రబాబు మౌన మునిగా మారారు. లోకేష్ దుర్మార్గపు రీతిలో ఆ పార్టీని నడిపిస్తున్నాడు. ఆ బాధలో ఉన్న నన్ను సీఎం జగన్ అక్కున చేర్చుకున్నారు. చంద్రబాబు నన్ను మెడపట్టుకుని బయటకు గెంటారు. జగన్ నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ కోసం శాయశక్తుల పని చేస్తా.. అని సూర్యారావు చెప్పారు.

# ఈవీఎంలను రద్దు చేయాలి

- బ్యాలెట్ పేపర్ ఎన్నికలు నిర్వహించాలి

**గూడూరు, ఫిబ్రవరి 28(శ్రీచక్ర) :**

ఈవీఎంలను రద్దు చేయాలి.., బ్యాలెట్ పేపర్ తోనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం పోస్ట్ కారుల ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులు పట్టణ ప్రజల నుండి పోస్ట్ కార్డులలో వివరాలను నమోదు చేశారు. ఈవీఎంలు వద్దు బ్యాలెట్ ఎన్నికలే ముద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఐక్యవేదిక సభ్యులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ ఈసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇకపై ఎన్నికలు ఉండవన్నారు. ఈవీఎంలతో ఎవరు లబ్ది పొందుతున్నారో దేశ ప్రజలకు బాగా తెలుసన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బ్యాలెట్ ఓటింగ్ తప్పనిసరి అన్నారు. ఐక్యవేదిక ఉద్యమంలో అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రజలు భారీగా పాల్గొని రానున్న ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ తో నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఐక్యవేదిక సభ్యులు, టీడీపీ మైనారిటీ సెల్ నాయకులు ఎండీ. అబ్దుల్ రహీం మాట్లాడుతూ ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎంలను రద్దు చేశాయన్నారు. కేవలం పది దేశాలు మాత్రమే ఈవీఎంలతో ఎన్నికలు నిర్వహిస్తున్నాయన్నారు. టెక్నాలజీ అభివృద్ధి చెందిన తర్వాత మన జేబులో ఉండే ఫోన్లనే హ్యాక్ చేసి డబ్బులు దోచేస్తున్న హ్యాకర్స్ ఉన్నారని మనం వింటూనే ఉన్నామన్నారు. ఈ క్రమంలో ఈవీఎంలు టాంపరింగ్ కు గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయనడంలో సందేహం లేదన్నారు. బ్యాలెట్ ఓటింగ్ తోనే పారదర్శకత ఉంటుందన్నారు. పాత పద్ధతిలోనే బ్యాలెట్ పేపర్ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమీషన్ కు టీడీపీ, ఐక్యవేదిక తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. సీపీఎం నాయకులు పామంజి మణి మాట్లాడుతూ ఈవీఎంలను రద్దు చేసేంత వరకూ ఐక్యవేదిక తరపున ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఐక్యవేదిక కోట మండలం అధ్యక్షులు, సామాజిక కార్యకర్త షేక్. రఫీ మాట్లాడుతూ కోట మండలంలో మూడురోజులుగా పోస్ట్ కార్డుల ఉద్యమం నిర్వహిస్తున్నామన్నారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో గూడూరులోనూ ఈ ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఏ ఒక్క పార్టీకి ఈవీఎంలతో ఎన్నికలు అనుకూలంగా మారకూడదన్నారు. బ్యాలెట్ పేపర్ ఎన్నికలతోనే ప్రజాస్వామ్యం దేశంలో సజీవంగా ఉంటుందన్నారు. ఐక్యవేదిక సమన్వయకర్త షేక్. జమాలుల్లా మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో బ్యాలెట్ పేపర్ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ పదివేల పోస్ట్ కార్డులను సేకరించి రాష్ట్రపతి, ఎన్నికల కమీషన్ కు పంపించనున్నట్లు తెలిపారు. అనంతరం పోస్ట్ కార్డుల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిరోజు పోస్టల్ కార్డు ఉద్యమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక సభ్యులు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, రైతు సంఘం నాయకులు, సీవీఆర్. కూమార్, ఏఐటీయూసీ నాయకులు ఎంబేటి చంద్రయ్య, సీపీఎం సెంట్రల్ శాఖా కార్యదర్శి జోగి శివ కుమార్, పామంజి మణి, సురేష్, సీఐటీయూ నాయకులు బీవీ. రమణయ్య, బుడతాటి చంద్రయ్య, దర్గా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, ఇన్సాఫ్ సమితి, మైనారిటీ నాయకులు అన్వర్ బాష, పఠాన్ మహబూబ్ అలీ, గోల్డ్ గౌస్, షరీఫ్, షానవాజ్, సంధాని భాయ్, ఇమామ్ ఇబ్రహీం, యస్థాని భాయ్, హిదాయతుల్లా, ఫైజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో విషసర్పం చిన్నారులకు తృటిలో తప్పిన ప్రమాదం



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :**

చిల్లకూరు మండలం, నెలబల్లి రెట్టపల్లి గ్రామం నందు హైస్కూల్ దగ్గర ఉన్న అంగన్వాడీ కేంద్రం లో పిల్లలు నిద్రపోతున్న సమయం లో పాము రావడంతో సిబ్బంది ఆందోళనకు గురి అయ్యారు చుట్టు ప్రక్కల పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో ఇలా విషసర్పాలు వస్తున్నాయి అని స్థానికులు చెబుతున్నారు.అధికారాలు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అంబరాన్ని అంటిన సైన్స్ దినోత్సవ సంబరాలు



**కోట, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :**

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా కోట మండలంలోని చిట్టేడు జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని బుధవారం కోట మండల విద్యాశాఖ అధికారిణి జి.శైలజ చేతుల మీదగా ప్రారంభించారు. అందులో భాగంగా సీవీ రామన్ ఆవిష్కరణల గురించి వకృత్వ పోటీలు,పోస్టర్ ప్రజెంటేషన్,క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులు 100కు పైగా ప్రాజెక్టులను ఎగ్జిబిషన్లో ప్రదర్శించడం జరిగింది. ఇంటలిజెంట్ బస్సు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్, ఎయిర్ కార్,విజిటర్స్ కౌంటర్, లేజార్ లైట్,సెక్యూరిటీ సిస్టమ్,మెమ్స్ బేస్డ్, రోభో, సేఫ్టీ క్రాప్స్, ఆబ్జెక్ట్ డిటెక్టివ్ సిస్టమ్, టేబుల్ టాప్ రోభో వంటి సాంకేతిక ప్రదర్శనలును విద్యార్థులు చేసి చూపించారు. విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో చిట్టేడు జెడ్పిహెచ్ఎస్ స్కూల్ ని విజయవాడ ఏపీసీఓటి కి ఎంపిక చేయడం జరిగిందని కోట మండల విద్యాశాఖాదికారి జి.శైలజ తెలిపారు.సైన్స్ అంటే కాంతి వెలుగు మన జీవితాలకు మూలం సైన్స్ అని విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం ఏపీసీఓఎస్ఎస్టీ ద్వారా ఎంపిక అయిన 9 మంది విద్యార్థులకు మెమంటోలు, సర్టిఫికెట్ లును ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి,సైన్స్ఉపాధ్యాయులు,తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ సభకు సత్యవేడు నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో ప్రచారం

- ఎమ్మెల్యే ఆశావహులు ఎంటెక్ బాబు మైనార్టీ అధ్యక్షులు ఎస్కే గౌస్ మొహిద్దిన్

**వరదయ్యపాలెం, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):**



సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని వరదయ్య పాలెం లో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. ఇందిరమ్మ రాజ్యం రావాలని రాజశేఖర్ రెడ్డి బిడ్డ షర్మిళా రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని,హస్తం గుర్తుకే ఓటు వేయమని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వాలని ,ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ విస్తృతంగా ప్రచారం చేపట్టినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆశావహులు ఎంటెక్ బాబు తెలిపారు. సత్యవేడు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేసే వరకు అహర్నిశలు కృషి చేస్తానని, కరపత్రాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గుర్తును ప్రజలకు పరిచయం చేస్తున్నామని,రేపు జరగబోయే బహిరంగ సభకు నియోజక వర్గ ప్రజలు అందరూ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు గౌస్ మొహిద్దీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిమ్మ మొక్కలు పీకేశారు

**బాలాయపల్లి, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):**

అప్పు చెప్పు చేసి సాగు చేస్తున్న నిమ్మ మొక్కల దౌర్జన్యంగా పీకేశారని మండలంలోని పల్లిపాడు గ్రామానికి చెందిన రాగిపాటి. వెంకటేశ్వర్లు భార్య రజని బుధవారం విలేకరుల వద్ద కన్నీరు పెట్టుకు న్నారు.బాదితురాలు కథనం మేరకు గత మూడు రోజుల క్రితం కనపర్తి గ్రామానికి చెందిన వారు ప్రస్తుతం తిరుపతి లో ఉంటున్న అద్దురి ఆది, చలపతిలు మరో 5 మంది దౌర్జన్యంగా వచ్చి బెదిరించి నిమ్మ మొక్కలు పికేశారని కన్నీరు పెట్టుకుంది.రాగిపాటి. రమణమ్మ.శ్రీనువాసులకు పిల్లలు లేరు. శ్రీనివాసులు తమ్ముడు కొడుకు రాగిపాటి వెంకటేశ్వర్లును దత్తతీసుకున్నారు. శ్రీనువాసులు మృతి చెందాడు.ఆయన కర్మ క్రియలు వెంకటేశ్వర్లు,రజనిలు చేశారు. ఇక ఇటీవలన రమణమ్మ అనారోగ్యంతో మంచం పట్టింది. సమయంలో కోడలు రజని పేరుమీద సర్వేనెంబరు 45/20 లో 39 సెంట్లు,45/21లో 11 సెంట్లు భూమి ఇభూములో అంజనేలుస్వామి గుడి,గంగమ్మ గుడికి స్థలం కేటాయించారు.మీగత వ్యవసాయ పొలం రాసిఇచ్చింది. ఆమే మృతి చెందడంతో ఆమే కర్మక్రియాలు అయిన మూడు నెలలకు రమణమ్మ తమ్ముడు కొడుకులు వచ్చి నా భర్తను బెదిరించి నిమ్మముక్కలు పికేశారని ఉద్రేకంకు గురైంది.

**పోలీసులకు ఫిర్యాదు..**

తమ భూమి ఆక్రమించి సాగు చేస్తున్న నిమ్మ మొక్కలు పికేసిన ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని



పోలీసులకు పిర్యాదు చేశామని తెలిపారు. ఫేక్ డాక్ మెంట్ సృష్టించారని తెలిపారు.రాగిపాటి రమణమ్మ భూమి తమకు వారసత్వంగా వస్తున్న అక్రమణ చేయడం దారుణమని గ్రామంలోని పెద్దలు చెబుతున్నారు. భూమిని ఫేక్



డాక్ మెంట్లుతో రెవిన్యూ అధికా రులతో మంతనాలు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులు ఫేక్ డాక్యుమెంట్లను గుర్తించి వారిపై 420 కేసు నమోదు చేయాల్సిన పరిస్థితి ఎంతనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## తాడేపల్లిగూడెం జండా సభతో సియం గుండెల్లో రైళ్లు: మాజీ ఎమ్మెల్యే చింతమనేని

**దెందులూరు, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**



తాడేపల్లిగూడెం తెలుగుదేశం జనసేన పార్టీల జండా సభతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడతాయని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. తాడేపల్లిగూడెం జండా మహాసభకు బారీ కార్లతో కార్యకర్తలతో చింతమనేని తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గుండుగోలను వద్ద అభిమానులు కార్యకర్తలతో కొద్దిసేపు మాట్లాడి జండా సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ ఘనవిజయంతో గెలుస్తుందని ఎందుకు లక్షలాదిమంది జండా సభకు తరలివస్తున్న జనమేనని అన్నారు. దెందులూరు నియోజకవర్గం నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తాడేపల్లిగూడెం తరలి వెళ్లారు.

## ఖమ్మం మహాసభలు విజయవంతం చేయండి

- మండల వ్యాప్తంగా భారీ ప్రచార ర్యాలీ



**కుక్కునూరు, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

వామపక్ష పార్టీల ఐక్య కూటమి అధ్వర్యంలో మార్చి 3వ తేదీన ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఏలూరు జిల్లా కుక్కునూరు మండల వ్యాప్తంగా బుధవారం భారీ మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్... ప్రజా పంథా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మార్షల్ %ఎజూఅఎశ్రీ% ప్రజా పంథా రాష్ట్ర నాయకులు ఎస్కే గౌస్ అధ్యక్షతన ఈ ర్యాలీ, ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మూడు విప్లవ పార్టీలు ఐక్యమై మార్చి 3న ఖమ్మంలో బహిరంగ సభ, అలాగే 4, 5వ తేదీలలో 18 రాష్ట్రాల నుండి 300 మంది ప్రతినిధులతో జాతీయ యూనిటీ మహాసభలను నిర్వహించనున్నారనీ తెలిపారు. ఈ సభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో లచ్చిగూడెం, వసంతవాడ , అర్వాయి పల్లి,దాచారం , కుకునూ రు, మారేడు బాక , ఉప్పేరు మీదుగా ఏలేరు నగరం నడిగూడెం వరకు 50 కిలోమీటర్లు మేర 60 గ్రామాలలో ప్రచారం చేయడం జరిగిందన్నారు. పోలవరం ముంపు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని , పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని లంకాలపల్లి నుండి వెంకటా పురం వరకు ఆర్ అండ్ బి రోడ్డు పుర్నిర్మానం చేపట్టాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో విప్లవం రావడానికి ,%ఎజూఅఎశ్రీ% ప్రజా పంథా,పీసీసీ %ఎజూఅఎశ్రీ , ఎజూఅఎశ్రీ% రెవల్యూషనరీ ఇనిషియేటివ్ మూడు విప్లవ పార్టీలు ఐక్యమయ్యాయని తెలిపారు. ఖమ్మం లో జాతీయ విలీన మహాసభలు జరగనున్నాయని , భారత దేశ విప్లవోద్యమంలో ఖమ్మం సభలు చారిత్రాత్మకమైన రోజుగా చూడాలని , చరిత్ర లో బలమైన విప్లవ పార్టీగా ఇది లిఖించ బడు తుందన్నారు. భారత దేశంలో ఉన్న పెట్టుబడి దారీ విధానానికి, సామ్రాజ్య వాదా నికి జూనియర్ భాగస్వామి, బడా బూర్జువాగా ఉన్న భారత కేంద్ర ప్రభుత్వ బీజేపీ మతతత్వ, ఫాసిజంకు వ్యతిరేకంగా కార్మిక వర్గ నాయకత్వాన, బలమైన ప్రజా రైతాంగ పోరాటాలు చేపట్ట వలసిన అవసరం ఉన్నదన్నారు. ఈ ప్రచార ర్యాలీలో బి. సత్యనారాయణ, వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృత్యు కుహరంలా మూలమలుపు

- ఆదమరిస్తే అంతే సంగతులు
- పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ అధికారులు




**వేలేరుపాడు, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

మండలంలోని ఎడవల్లి,కట్కూరు గ్రామాల మధ్య ఉన్న మూలమలుపు మృత్యు కుహరాన్ని తలపిస్తుంది.ఈ మూలమలుపు వద్ద వాహనదారులు కాస్త ఆదమరిస్తే అంతే సంగతులు.ఈ రహదారి గుండా నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉంటాయి.వాహనదారులు ఈ మూలమలుపు వద్ద అప్రమత్తంగా వెళ్లాల్సిన పరిస్థితి.ఈ మలుపు వద్ద వాహనదారులు తడబడితే నేరుగా గోదావరిలోకి వెళ్లాల్సిందే.ఇంత ప్రమాదకరంగా మూలమలుపు ఉన్నప్పటికీ ఈ మలుపు వద్ద ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఎటువంటి హెచ్చరిక బోర్డు పెట్టకపోవడం పై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కట్కూరు గ్రామంలో శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి.శివరాత్రి సమయంలో సుదూర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు వాహనాల ద్వారా కట్కూర్ కు వచ్చి శివున్ని దర్శించుకుంటారు.ఈ శివరాత్రి సమయంలో మూలమలుపు వద్ద వాహనదారులు ప్రమాదాల బారినపడే అవకాశాలు మెండుగా ఉంటాయి.మార్చి 8వ తేదీన శివరాత్రి పండుగను జరుపుకోనున్నారు.కావున ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి ఈ ప్రమాదకరమైన మూలమలుపు వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా రైలింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# ఘనంగా యోగలింగేశ్వరస్వామి ఆలయ పున ప్రతిష్ట






**దెందులూరు, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

జోగన్నపాలెంలో శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత యోగ లింగేశ్వర స్వామి వారి పంచాయతన దేవాలయ పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. దాతలు ఆలూరి వీర నాగ గోవిందరావు, కుందేటి రాము దంపతులతో పాటు గ్రామానికి చెందిన పలు జంటలు హెూమ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రదక్షణ ,పలు రకాల పూజలు అనంతరం ఆలయ ధ్వజ, శిఖర, చండేశ్వర ,కాలభైరవ, ద్వారపాలక జంట నాగుల పునః ప్రతిష్ట కార్యక్రమాలు పూర్తి చేశారు. కొత్తలంక రాంప్రసాద్ శర్మ ఆచార్యత్వమున రుద్రపాక చైతన్య శ్రీ సాయి దత్త శర్మ పర్యవేక్షణలో హెూమ కార్యక్రమాలు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయి. ఈ నేపథ్యంలో యోగ లింగేశ్వర స్వామి పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆయనతో వెంట మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జట్పీటీసీ నిట్టా లీలా నవకాంతం గంగరాజు, సొసైటీ అధ్యక్షుడు పాకలపాటి శ్రీనివాస్, వేమూరి జితేంద్ర , సర్పంచ్ పసుమర్తి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**యోగ లింగేశ్వర స్వామికి మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దంపతుల పూజలు..**

దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రాధారాణి దంపతులు యోగ లింగేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చింతమనేనికి వేదపండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి పలువురు ప్రజాప్రతినిధులు పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు విగ్రహ ప్రతిష్ట అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన అన్నదానం కార్యక్రమంలో జోగన్నపాలెం గ్రామస్తులతో పాటు పలు గ్రామాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీవారి క్షేత్రంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





- **త్వరలో ఆలయం చుట్టూ మాడ వీదుల నిర్మాణం**
- **డిప్యుటీ సీఎం, దేవాదాయశాఖ మంత్రి కొట్టు వెల్లడి**
- **క్షేత్రంలో రూ. 16.70 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రులు కొట్టు సత్యన్నారాయణ, తానేటి వనిత**

**ద్వారకాతిరుమల, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

శ్రీవారి శోభను మరింత పెంచేలా క్షేత్రంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు డిప్యుటీ సీఎం, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యన్నారాయణ వెల్లడించారు. కొండపైన రూ.16.70 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను బుధవారం నిర్వహించారు. అందులో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మంత్రి కొట్టు, రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనితలు దర్మ అప్పారాయ నిలయంపై రూ. 10 కోట్ల వ్యయంతో రెండవ అంతస్తులో సూట్ రూముల నిర్మాణానికి, అలాగే పార్కింగ్ ప్రాంతంలో రూ. 6.30 కోట్ల వ్యయంతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి వారు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా స్వామివారి నిత్య కల్యాణ మండపం పక్కన ఒక దాత రూ. 40 లక్షలతో నిర్మించిన సహస్ర దీపాలంకరణ సేవ మండపాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఆలయ ఈఓ వేంద్ర త్రినాధరావు, ఈఈ డీవీ భాస్కర్లు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లాన్లను చూపించి, మంత్రులకు వాటిని వివరించారు. దర్శనానంతరం మంత్రి కొట్టు, హెూం శాఖ మంత్రి వనితతో కలిసి మీడియాతో మాట్లాడారు. ద్వారకాతిరుమల క్షేత్రంలో గతంలో క్యూ కాంప్లెక్స్, అనివేటి మండపం, పార్కింగ్ ప్రాంత విస్తరణ పనులకు శంకుస్థాపనలు, అలాగే పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను నిర్వహించామన్నారు. తాజాగా ధర్మ అప్పారాయ నిలయంపై రెండవ అంతస్తులో సూట్ రూముల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కాటేజీలు తీసుకోలేని వారికి, సాధారణ గదులకన్నా మెరుగైనవి. కావాలనుకునే భక్తులకు ఇవి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సూట్ రూముల నిర్మాణానికి దాతలు ముందుకొస్తున్నారని తెలిపారు. పార్కింగ్ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మించడం వల్ల వర్షాలకు కొండ ప్రాంతం కుంగిపోకుండా ఉంటుందన్నారు. సహస్ర దీపాలంకరణ సేవ మండప నిర్మాణం పూర్తవడంతో త్వరలో స్వామివారికి ఈ సేవ ప్రారంభం అవుతుందన్నారు. మాస్టర్ ప్లాన్కు అనుగుణంగా తిరుమల తిరుపతి తరహాలో ఇక్కడ ఆలయం చుట్టూ మాడవీదులు నిర్మించనున్నట్టు ఆయన తెలిపారు. ఆ మాడవీదుల్లో ఎటువెళ్లినా భక్తులకు ప్రసాదాలు అందేలా కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో అగ్రిమెంట్ల ప్రక్రియను పూర్తవుతుందని, ఆ తర్వాత మాడవీదుల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. అనంతరం మంత్రి వనిత మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ ఫలాలు పుష్కలంగా అంది. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అందుకు జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని ఆ స్వామివారిని కోరుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు, ట్రస్టుబోర్డు సభ్యులు పెద్దిరెడ్డి పద్మజ్యోతి. మానుకొండ సుబ్బారావు, ఆచంట అనసూయ తానంకి గంగరాజు, వాసే రామకృష్ణ నూకల అమ్మాజీ, పాలా వెంకటేశ్వరరావు, తొమ్మండ్రు రమేష్, కొట్టు వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, నాయకులు యిమ్మడి నాగు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, ఉక్కుర్తి వెంకట్రావు, అచ్యుత ఏసుబాబు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రుద్ర శివాజీ, పొనమాల ఉమామహేశ్వరరావు, ఆచంట సురేష్, మానుకొండ కన్నయ్య, బాలం వెంకటేశ్వరరావు, గుర్రాల లక్ష్మణ్, సర్పంచ్లు కుంటం స్వర్ణలత, పసుపులేటి ఏసుబాబు, పెండ్యాల విజయ్. వసంతాటి సుబ్బారావు. భోగరాజు సాయికృష్ణ, అల్లాడ హరేరామకృష్ణ, రవి యాదవ్ తదితరులున్నారు.

# నేడే టీడీపీ కార్యాలయం ప్రారంభం

**పాల్గొననున్న మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు**

**జీలుగుమిల్లి, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

జీలుగుమిల్లి మండల కేంద్రంలో స్థానిక గన్నమని బాలరాజు కాంప్లెక్స్ అవరణలో స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు నూతన విగ్రహాన్ని ఈ రోజు అవిష్కరించనున్నట్లు టిడిపి మండల పార్టీ అద్యక్షులు సుంకవల్లి సాయి తెలిపారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా 7మండల కార్యకర్తలకు పిలుపునిచ్చామని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.సుమారు 300వందల మంది వి.ఐ.పి లు 2000మంది కార్యకర్తలు పాల్గొంటారన్నారు. ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నట్లు సుంకవల్లి సాయి తెలిపారు.




## లక్ష్య సాధనకై విద్యార్థులు శ్రమించాలి



**పెదపాడు, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

విద్యార్థి దశ నుంచే సేవా గుణం అలవర్చుకుని, లక్ష్య సాధన దిశగా నిరంతరం శ్రమించాలని పెదపాడు మండలం పాతముప్పర్రు మాజీ సర్పంచ్,ఎంపీటీసీ మెడబలిమి శైలజ జాన్సన్ అన్నారు. మెడబలిమి జాన్సన్ తల్లి మెడబలిమి కాంతమ్మ జ్ఞాపకార్థం పాతముప్పర్రు లోని ప్రాథమిక పాటశాల, హైస్కూల్ విద్యార్థులకు ఉపకరణములను,గోడ గడియారములను బుధవారం పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మెడబలిమి శైలజ జాన్సన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సాల్వేషన్ ఆర్మీ చర్చ్ మేజర్ జె వీరయ్య, జె మేరీ కేథరిన్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఆధారిత ఆవిష్కరణలపై దృష్టిసారించాలి

- **ఏపీ నిట్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం**



**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి.28 (శ్రీచక్ర) :**

దేశ ఆర్థిక వ్యవస్థకు ఇంజనీరింగ్, సాంకేతికత, పరిశోధనలు, సైన్స్, మూలస్తంబాలుగా నిలుస్తున్నాయని, విద్యార్థులు సైన్సు ఆధారిత ఆవిష్కరణలపై దృష్టిసారించాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు. ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ను కనుగొని భారత ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసిన ఘనత సీవీ రామన్ కే దక్కుతుందని చెప్పారు. దేశ ప్రతిష్టాత్మక పురస్కారం భారత రత్నతోపాటు భౌతిక శాస్త్రంలో ఎన్నో అపార సేవలను అందించిన మహోన్నత వ్యక్తి సీవీ రామన్ అని ప్రశంసించారు. దేశం తరపున మొట్టమొదటి నోబెల్ బహుమతిని అందుకుని భారత్ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనుడు సీవీ రామన్ అని, ఈయనను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని నవ చైతన్యానికి నాంది పలకాలని వివరించారు. డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.ఆర్.కే శాస్త్రి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలతోపాటు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత యువతరానిదేనని తెలిపారు. సృజనాత్మక ఆలోచనలకు ఆధునిక సాంకేతికతను జోడించి నూతన ఆవిష్కరణలను చేపట్టాలని వివరించారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ రాముడు, డాక్టర్ తపస్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రఫి తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం పట్టణంలో మూడవరోజు నిధి వసూళ్లు



**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలపై బారాలు మోపుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులకు ఆటంకం కలిగిస్తూ ప్రజల్లో మత విధ్వంసం రగిలుస్తుందని రాష్ట్ర సమితి సభ్యులు కలిసెట్టి వెంకట్రావు అన్నారు. ఈరోజు పట్టణంలో మూడవరోజు కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు చేపట్టారు. విదేశాలలోఉన్న నల్లడబ్బుని తీసుకువచ్చి దేశంలో ప్రజలకు బ్యాంకు ఎకౌంట్లో వేస్తామని హామీ ఇచ్చారని మోడీ మర్చిపోయారన్నారు. బిజెపి ఏతర రాష్ట్ర ప్రభుత్వాలను కుప్ప కూల్చే ప్రయత్నాలు చేస్తుందని ఇది చాలా దారుణమనిఅన్నారు. ను ఎంతోమంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మివేసే ప్రయత్నం చేస్తుందని ఇటువంటి ప్రభుత్వాలను రాబోయే రోజుల్లో ఓడించాలని అన్నారు. నిధి వసూళ్ల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. సీతారామ్ ప్రసాద్, పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, తమరాన శ్రీనివాస్ ,మంతెన కృష్ణ, చింతాడ బాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జన విజయకేతనం జెండా సభ విజయవంతం





**● రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలు కుదిర్చిన పొత్తు మాది, చంద్రబాబు, పవన్‌లు**

**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

తాడేపల్లిగూడెం సమీపంలో గల పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలో బుధవారం తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో తెలుగు జన విజయకేతనం జెండా ఉమ్మడి భారీ బహిరంగ సభ నిర్వహించారు.ఈ సభకు జనసేన రాష్ట్ర నాయకులు, నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో జనసేన నేత కందుల దుర్గేష్ అధ్యక్షత వహించారు.ఈ సభకు రాష్ట్రం లోని 175 నియోజకవర్గాల నుండి తెదేపా,జనసేన పార్టీల నాయకులు విచ్చేశారు.వేదిక పై ఇరుపార్టీలకు చెందిన 500 మంది నాయకులు ఆశీనులయ్యారు.చంద్రబాబుని ముఖ్యమంత్రి ని చెయ్యాలనే ఆకాంక్షతో రాష్ట్రం నలదిక్కుల నుండి తెదేపా,జనసేన కార్యకర్తలు 6 లక్షల మంది పాల్గొన్నారు. సభాప్రాంగణానికి 3 కి. మీ. మేర దూరం లో చాలా మంది ప్రజలు కిక్కిరిసి వాహనాలు నిలిచి ఉండడంతో ట్రాఫిక్ జాం అయ్యింది.వేదిక మీద జరిగే కార్యక్రమం సభలోని ప్రజలందరూ వీక్షించేలా భారీ ఎత్తున డిజిటల్ స్క్రీన్ లు ఏర్పాటు చేశారు.మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లు వేదికపైకి కలిసి రావడంతో సభాప్రాంగణం అంతా కార్యకర్తల కేరింతలతో, కరతాల ధ్వనులతో తెదేపా-జనసేన జెండాల రెపరెపల తో కళకళలాడింది. చంద్రబాబు పవన్ లు ముందుగా పార్టీ జెండాలను ఊపారు. అనంతరం చంద్రబాబు జనసేన జెండాను పట్టుకుని, పవన్ కు తెదేపా జెండా అందించి ఒకరి జెండాను మరొకరు ఊపుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు మాట్లాడుతూ అగ్నికి వాయువు తోడైనట్టు తెదేపా కు పవన్ జనసేన తోడయ్యారని,ఈ తాడేపల్లిగూడెం సభ చూస్తే తాడేపల్లి ప్యాలస్ లో దడ పుట్టిందన్నారు.మా పొత్తు తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం అన్నారు. రాష్ట్రంలో వెలుగు నింపే పొత్తన్నారు, వైకాపా లో దొంగలున్నారు, వారిపైనే మా పోరాటం అన్నారు.మా పొత్తు అధికారం కోసం కాదు రాష్ట్ర భవిష్యత్ కోసం అని,ఇది ప్రజలు కుదిరిచిన పొత్తు.అమరావతి రాజధాని గా సూపరిపాలన గా భావిస్తే, జగన్ ప్రజా వేదికను కూల్చి పాలన ప్రారంభించారన్నారు. జగన్ ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నిరుద్యోగులను మోసపుచ్చారని, మేం 10 లక్షల ఉద్యోగాలిచామన్నారు.అన్నా క్యాంటీన్ లు మూసివేశారని, పేదల కడుపు కొట్టారని, రాష్ట్రం లో జగన్ విధ్వంస పాలన సాగిస్తున్నారని, విధ్వంస పాలన కొనసాగిస్తున్న పార్టీ ని తరిమికొట్టాలన్నారు.జగన్ వైనాట్ 175 అంటున్నాడని, వైనాట్ పులివెందుల అని చంద్రబాబు అన్నారు.సొంత చెల్లి, తల్లి పై తప్పుడు రాతలు రాయించారు, మనకేం న్యాయం చేసారన్నారు. జగన్ బాబాయ్ ని చంపి అధికారం లోకి వచ్చారని, ప్రజాస్వామ్యాన్ని జగన్ అవహేళన చేసారన్నారు.వైసీపీ ని చిత్తుగా ఓడించి మనం అధికారం లోకి రావాలని సిద్ధం అంటున్న జగన్ ను ఇంటికి పంపడానికి మీరు సిద్ధమా అని ప్రజలను చంద్రబాబు అడగ్గా పెద్ద ఎత్తున మేము సిద్ధమే అని ప్రజలు తెలిపారు.నేను జైలు లో ఉంటే పవన్ సచ్ఛందంగా పొత్తుకు వచ్చారాన్నారు.ఎన్నికల తర్వాత వైసీపీ కి నిజమైన సినిమా చూపిస్తామన్నారు.ఇప్పటికే 99 మంది అభ్యర్థులను ప్రకటించాం, మిగిలినవి రెండు రోజుల్లో ప్రకటిస్తాం, సీట్లు వచ్చినవారు ఎక్కువా కాదు, రానివారు తక్కువ కాదు, తెదేపా, జనసేన నాయకులకు, కార్యకర్తలకు ఈ వేదిక సాక్షిగా మా ఇద్దరి అభిప్రాయం చెప్తున్నా ఎవరు అధైర్యం చెందవద్దు పార్టీ అధికారం లోకి రాగానే ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని మాట ఇచ్చారు. జనసేన అధినేత పవన్ మాట్లాడుతూ జగన్ సిద్ధం అంటే మేము యుద్ధం అంటున్నాం అన్నారు. వై సి పి గూండాయిజాన్ని చూసి భయపడవద్దన్నారు.ఏదైనా మాట్లాడమంటే దాడులకు పాల్పడుతున్నారని,ఇప్పటి దాకా పవన్ లో శాంతి, మంచితనం మాత్రమే చూసారని,నేను నా సహనాన్ని పరీక్షించొదన్నారు. మేం మోసే జెండా రాష్ట్ర భవిష్యత్ కొరకన్నారు, నేను పార్టీ నడుపుతున్నానంటే నా వెనుక ఎవరు లేరని, తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలను మోసగించి డబ్బు సంపాదించలేదని, నా కష్టార్జితంతో, రెమ్యూనరేషన్ తో వచ్చిన డబ్బును ఖర్చు పెడుతున్నన్నారు.జగన్ ఉదయం పథకం ఇస్తాడు, సాయంత్రం మద్యంతో కొల్లగొడతాడు, 24 సీట్లు ఏంటని నాకు సలహాలిచేవారికి చెప్తున్నా, నాకు వ్యూహం ఉంది, నేను నా రాష్ట్ర ప్రజలను,జనసైనికులను, నా వీర మహిళలను కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది నన్ను నమ్మండి అన్నారు.పవన్ తో స్నేహం అంటే చచ్చేదాకా, శత్రుత్వం అంటే పాతలానికి తొక్కేదాకా, చంద్రబాబు సేవలు ఈ రాష్ట్రానికి ఎంతో అవసరం, 5 కోట్ల ప్రజలున్న రాష్ట్రాన్ని 5 మందికి తాకట్టు పెట్టిన నీచుడు జగన్ అని పవన్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలను జగన్ మోసం చేసాడు. పొత్తు నేనే ప్రతిపదించా, నేను శంఖారావం పూరిస్తున్న, తెలుగుదేశం, జనసేన పొత్తు గెలవాలి జగన్ పోవాలి అని, ప్రధాని మోడి, భాజపా తమతో కలిసి రావాలని సూచించారు. అనంతరం హలో ఏపీ, బై బై వైసీపీ అని ప్రసంగం ముగించారు.ఈమధ్యనే వైకాపా కు రాజీనామా చేసిన నరసాపురం పార్లమెంట్ సభ్యులు రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రస్తుతం నేను ఏ పార్టీలో లేనందున వెనుక ఉన్నా, త్వరలోనే మీతో జాతకడతా ముందుండి ఉమ్మడి పార్టీల విజయానికి కృషి చేస్తానన్నారు. ఏపీని వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు.ఏపీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఈ సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని, ఈ పొత్తు చరిత్ర సృష్టించబోతుందన్నారు. హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణ మాట్లాడుతూ మీ చేతుల్లో ఓటు అనే ఆయుధం ఉంది దానిని సద్వినియోగం చేసుకొని తెదేపా-జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి వైకాపా ను గద్దెదింపాలన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ లు వలవల బాబ్జి, బోలిశెట్టి శ్రీనివాస్,తెదేపా, జనసేన నేతలు నందమూరి బాలకృష్ణ, నిమ్మల రామానాయుడు,కొనతాల రామకృష్ణ,కొత్తపల్లి సుబ్బారాయుడు, పత్సమట్ల ధర్మరాజు, బొమ్మిడి నాయకర్,నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతులమీదుగా ద్రాక్షారామం ఇఓ తారకేశ్వరరావుకు సత్కారం !





**● భీమేశ్వరుని కళ్యాణం విషయంలో దేవస్థానం సిబ్బందికి అభినందనలు మెమెంటోలు ప్రదానం**

**రామచంద్రపురం, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

ద్రాక్షారామంలో వేంచేసి ఉన్న శ్రీమాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పితాని తారకేశ్వరరావు(ఇఓ) ని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా ఇఓ పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి కళ్యాణం విషయంలో అభినందించి శాలువాతో సత్కరించి మెమెంటోని అందజేశారు.ఈమేరకు జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా పిలుపు మేరకు ద్రాక్షారామం భీమేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి తారకేశ్వరరావు,దేవస్థానం సిబ్బందిని అమలాపురంలో జిల్లా కలెక్టరేట్ కు వెళ్లారు. దీంతో ఈనెల 22 నుంచి 26వ తేదీ వరకు శ్రీ స్వామివారి, అమ్మ వార్ల దివ్య కళ్యాణ మహోత్సవాలను ద్రాక్షారామంలో అత్యంత వైభవంగా నిర్వహించినందుకు కలెక్టర్ హిమాన్ను శుక్లా దేవాలయ అర్చక స్వాములను, కార్యనిర్వహణాధికారి పితాని తారకేశ్వరరావు, ఆలయ సిబ్బందిని ఈసందర్భంగా అబినందించారు. స్వామి వారి కళ్యాణం పురస్కరించుకుని చేసిన సేవలను గుర్తించి వారందరినీ పేరుపేరునా అభినందించడమే కాక జ్ఞాపికలను ఇచ్చి దుశ్శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఇఓ తారకేశ్వరరావు మాట్లాడుతూ శ్రీభీమేశ్వరస్వామి కృపాకటాక్షాలతో తామ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమం విజయవంతం మై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారాలు పోందడం అదృష్టంగాబావించి ఈసందర్భంగా కలెక్టర్ హిమాన్ను శుక్లా కు ఇవో కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి కళ్యాణానికి ప్రత్యేక అలంకరణలతో కళ్యాణ మండపం తయారుచేసి ఘనంగా కళ్యాణం నిర్వహించిన పండితులకు, ఆలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వేలాదిగా తరలివచ్చిన ,భక్తులకు,ఆయ ఇఓ తారకేశ్వరరావు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

# గంజాయి తోట ధ్వంసం

**● ఆరుగురు అరెస్ట్**







**చింతూరు, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని మెట్టగూడెం గ్రామ సమీపంలోని గుట్టల పైన గంజాయి సాగు చేస్తున్నట్లు డొంకరాయి పోలీసులకు సమాచారం అందింది.చింతూరు సీఐ గజేంద్ర కుమార్,డొంకరాయి ఎస్సై శివకుమార్ లు పోలీస్ బలగాలతో బుధవారం ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. అటవీ శాఖకు సంబంధించిన 1.5 ఎకరాల భూమిలో గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించారు.పోలీసు బలగాలు గంజాయి చెట్లను ధ్వంసం చేసి, వాటికి నిప్పు పెట్టి దగ్ధం చేయడం జరిగింది.2.75 లక్షల విలువచేసే 550 గంజాయి మొక్కలను పీకి వేసి,కాల్చి బూడిద చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.గంజాయి సాగు చేస్తున్న వంతల జైసన్,బురిడి సహదేవ్,కొర్ర సోనియా,పాంగి నాగేశ్వరరావు,కిలో నగేష్,పిరి అప్పారావు లను అరెస్ట్ చేయడం జరిగింది.వై రామవరం మండల డిప్యూటీ తహాశీల్దార్ కె సుధాకర్ రావు,వీఆర్వో సందీప్ చార్యులు ఈ గంజాయి దాడిలో పాల్గొనడం జరిగింది. అరెస్ట్ చేసిన ఆరుగురును కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

# 25 కేజీల గంజాయి పట్టివేత



**● ముగ్గురు అరెస్ట్**

**చింతూరు, ఫిబ్రవరి28(శ్రీచక్ర) :**

గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను చింతూరు పోలీసులు బుధవారం పట్టుకున్నారు.వారి వద్ద ఉన్న 25 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.చింతూరు ఎస్ఐ శ్రీనివాసరావు పోలీస్ సిబ్బందితో చట్టి గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు.ఈ సమయంలో చింతూరు నుండి చట్టి వైపుకు ద్విచక్ర వాహనం పై వస్తున్నా ముగ్గురిని పరిశీలించగా వారి వద్ద 25 కేజీల గంజాయిని గుర్తించడం జరిగింది.పట్టుబడ్డ గంజాయి విలువ 50 వేల రూపాయలు ఉంటుందని పోలీసుల అంచనా.గంజాయిని తరలిస్తున్న కబాసి బీమా,మహమ్మద్ నయీమ్ మీర్జా,అలియా నయీమ్ మీర్జా లను పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.ఈ ముగ్గురిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**